Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018


# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 132 పేజీలు 8 వెల : 5 మంగళవారం 11 నవంబర్ 2025




## తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు

అందెశ్రీ మృతికి సిఎం రేవంత్ తీవ్ర సంతాపం

అధికార లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం

2లో..





# విశాఖ సిఐఐ సదస్సుపై కేబినేట్‌లో చర్చ

## 14న తొలిరోజు ఓపెనింగ్ ప్లీనరీతో సదస్సు ప్రారంభం

## 9 లక్షల 76 వేల 248 కోట్లు పెట్టుబడులు వస్తాయని అంచనా

**మొంథా తుఫాను సమయంలో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయడం వల్లే సహాయక చర్యలు అత్యంత వేగంగా జరిగాయని తెలిపారు సీఎం చంద్రబాబు. ఆర్టీజీ సెంటర్ ద్వారా నిరంతర పర్యవేక్షణ, టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.**

అమరావతి: విశాఖలో ఈనెల 14, 15 తేదీలలో జరిగే 30వ పార్టనర్ షిప్ సమ్మిట్‌కు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేస్తోంది. పార్టనర్ షిప్ సమ్మిట్‌పై సోమవారంఏపీ కేబినెట్ సమావేశంలో చర్చించారు. ఈనెల 14న తొలిరోజు ఓపెనింగ్ ప్లీనరీతో సదస్సు ప్రారంభం కానుంది. తీవ్రమైన ప్రతికూల పరిస్థితులు, ఆర్థిక మందగమనం ఉన్నప్పటికీ భారత్ 65 శాతం వృద్ధి రేటును సాధించిన అంశంపై ఓపెనింగ్ ప్లీనరీలో చర్చ జరుగనుంది. రెండు రోజుల పాటు జరిగే సదస్సులో కేంద్రం ప్రభుత్వం నుంచి మంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, అశ్వినీ వైష్ణవ్, అన్నపూర్ణాదేవి, జితేంద్ర సింగ్‌లు హాజరుకానున్నారు. అలాగే ఈ సదస్సుకు 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిన 8 మంది స్పీకర్‌లు ఈ సదస్సులో పాల్గొంటారు. పార్టనర్ షిప్ సమ్మిట్‌లో ఒక ప్లీనరీ సెషన్, సీఐఐ ద్వారా జరిగే టెక్నికల్ సెషన్లు 27, రాష్ట్ర స్థాయిలో సీఐఐతో కలిసి సంయుక్తంగా 11 సెషన్‌లు జరుగనున్నాయి. దేశీయ అంశాలతో 5 సెషన్‌లు, ఒక వీడ్కోలు సెషన్‌లతో సదస్సుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సదస్సు ద్వారా 9 లక్షల 76 వేల 248 కోట్లు పెట్టుబడులు వస్తాయని అంచనా వేయగా.. దాదాపు 7 లక్షల 48వేల 427 మందికి ఉద్యోగావకాశాలు లభించే అవకాశం ఉంది. ఈ సదస్సులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 30 ప్రాజెక్టులు ప్రారంభించనుండగా, 82 ప్రాజెక్టులకు శంఖుస్థాపనకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.



2లో..

## దేవుడిని అడ్డంపెట్టుకుని నీచ రాజకీయాలు

తిరుమల శ్రీవారి లడ్డూ విషయంలో అసత్యాలు

చంద్రబాబు, లోకేశ్ తీరు దారుణమన్న అంబటి



2లో..

## రాష్ట్రంలోని పేదలందరికీ గృహ సదుపాయం

అర్హుల జాబితాను ఊపొందించాలి

డిప్యూటి సిఎం పవన్

చర్యలకు సిఎం అభినందన



## ఢిల్లీ ఎర్రకోట వద్ద భారీ పేలుడు

**కారులో పేలుడు పదార్థాలను రిమోట్‌తో పేల్చివేత**

**8మంది మృతి..పలువురికి గాయాలు**

**ఢిల్లీలో రెడ్ అలర్ట్ ప్రకటించిన పోలీసులు**

**ముమ్మరంగా గాలింపు చర్యలు**

ఢిల్లీ పోలీసులు ఈ పేలుడుపై ముమ్మర దర్యాప్తు ప్రారంభించారు. ఘటనాస్థలాన్ని పోలీసులు, ఫోరెన్సిక్ నిపుణులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. పేలుడు సంభవించిన కారులోని ఇంధన వ్యవస్థతో పాటు ఏవైనా పేలుడు పదార్థాల అవశేషాలు ఉన్నాయేమోనని విశ్లేషణకు పంపారు. అంతేకాక సమీపంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తూ కారు ఎక్కడి నుంచి వచ్చింది.. ఎవరికి చెందినది వంటి కీలక వివరాలను సేకరిస్తున్నారు. ఈ ఘటన ఢిల్లీ రాజధానిలో భద్రతా వ్యవస్థపై మరోసారి ప్రశ్నలు లేవనెత్తడమే కాకుండా ప్రజల్లో భయాందోళన వాతావరణాన్ని సృష్టించింది. ప్రభుత్వం, భద్రతా సంస్థలు పూర్తి స్థాయిలో అప్రమత్తమయ్యాయి. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని దేశం మొత్తం ప్రార్థిస్తోంది.

2లో..



2లో..

## రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు

క్వాంటం కంప్యూటింగ్ విధానానికి క్యాబినెట్ ఆమోదం కంప్యూటింగ్ విడిభాగాల సంస్థలకు కేంద్రంగా రాష్ట్రం విశాఖలో రహేజా సంస్థ పరిశ్రమ ఏర్పాటుకు ఆమోదం పలు పారిశ్రామిక సంస్థలకు భూ కేటాయింపులు కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి


# దేవుడిని అడ్డంపెట్టుకుని నీచ రాజకీయాలు

అమరావతి: వైఎస్సార్‌సీపీ నేతలను వేధించడమే ఏకైక అజెండాతో చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తోందని వైకాపా నేత, మాజీమతం÷–రి అంబటి రాంబాబు మండిపడ్డారు. ఏడాదిన్నర కాలంలో అనేక నిదర్శనాలున్నాయి.సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నీచరాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయాలను , దైవాన్ని అడ్డుపెట్టుకుని ఘోరమైన తప్పిదాలు చేస్తున్న చంద్రబాబును ఆ దేవుడు కూడా క్షమించడని అన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీపై నిందలు వేయడానికి తన ఎల్లో మీడియాను వాడుకుంటారు. వైఎస్సార్‌సీపీ నేతలపై కక్ష తీర్చుకునేందుకు ముందుగా కొన్ని కథనాలను రాయిస్తారు. ఏదో జరిగిపోతుందనే భావన ప్రజలకు కలిగేలా చేస్తారు. ఆ తర్వాత ఏదో పెద్ద నేరం చేసేశారని నమ్మించడానికి దర్యాప్తు కోసం సిట్‌ను ఏర్పాటు చేస్తారు.చంద్రబాబు మోచేతి నీళ్లు తాగే ఐపీఎస్ అధికారులతో సిట్ వేసి విచారణ చేయిస్తారు. ఎవరో ఒకరిని తీసుకొచ్చి బలవంతంగా వారితో వైఎస్సార్‌సీపీ నేతల పేర్లు చెప్పిస్తారు. బెదిరించి వైఎస్సార్‌సీపీ నేతల పేర్లు చెప్పిస్తారు.లేదంటే భౌతికంగా దాడి చేసి చెప్పిస్తారు. బలవంతంగా పేర్లు చెప్పించడం .. వైఎస్సార్‌సీపీ నేతలపై కేసులు పెట్టడమే చంద్రబాబు ప్రభుత్వం పని. దేవుడిని సైతం తన స్వార్థ రాజకీయాలకు వాడుకునే నీచమైన స్థితికి చంద్రబాబు దిగజారిపోయారు. చంద్రబాబు రాజకీయ కక్షలకు తిరుపతి వెంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని అడ్డుపెట్టుకుంటున్నారు.టిటిడిని అడ్డు పెట్టుకుని వైఎస్సార్‌సీపీ, వైఎస్ జగన్‌పై బురదజల్లుతున్నారు. పరమ పవిత్రమైన తిరుపతి లడ్డూని కల్తీ అయ్యిందని చంద్రబాబు దుర్మార్గంగా ప్రచారం చేశారు. జగన్‌పై బురద చల్లడానికే చంద్రబాబు ఇలాంటి తప్పుడు ప్రచారం చేశారు. పవిత్రమైన లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందంటూ అసత్య ప్రచారం చేశారు.సీబీఐ విచారణ జరిపించాలని మాజీ టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు.కోర్టు సీబీఐ ఆధ్వర్యంలో సిట్ ద్వారా విచారణ చేయించాలని చెప్పింది. దేవుడిని సైతం రాజకీయాలకు వాడుకోవద్దని చంద్రబాబుకు చురకలు అంటించింది. కోర్టుకు వెళ్లినందుకు వైవీ సుబ్బారెడ్డిపై కక్ష తీర్చుకునేందుకు వరుస కథనాలు రాయించారు. చిన్న అప్పన్న అనే వ్యక్తిని జూన్ 6వ తేదీన సిట్ విచారించింది. వైఎస్సార్‌సీపీ నేతల పేర్లు చెప్పాలని చిన్న అప్పన్నపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చారు. ఏపీలో ఏదైనా పెద్ద ఇష్యూ జరగగానే లడ్డూ వ్యవహారాన్ని తెరపైకి తెస్తారు.నెయ్యిలో కల్తీ ఉందని ఇంత వరకూ నిరూపించలేకపోయారు. లడ్డూ ప్రసాదాన్ని ఇప్పటి వరకూ



ఎక్కడికీ టెస్టుకు పంపించనే లేదు. కానీ లడ్డూ కల్తీ అయిపోయిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. చిన్న అప్పన్న 2018 వరకూ వైవి.సుబ్బారెడ్డి వద్ద పీఏగా పనిచేశారు. అంతకంటే ముందు వేమిరెడ్డి ప్రతాప్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి వద్ద కూడా పనిచేశారు. చంద్రబాబు టా÷–గ్గ్ ÷ట్ వైవీ సుబ్బారెడ్డి కాబట్టి వేరే నేతల పేర్లు బయటికి రావు. ఇప్పటి మంత్రి పార్థసారథి గతంలో టీటీడీ పర్చేజింగ్ కమిటీలో ఉన్నారు. వైవీ సుబ్బారెడ్డి వైఎస్సార్‌సీపీ నేత కాబట్టి ఆయన్ని టా÷–గ్గ్÷ట్ చేశారు.2014–19 మధ్య చంద్రబాబు హయాంలో నెయ్యి ఖరీదు 276 రూపాయలు మాత్రమే. ఏదో ఒక విధంగా దైవాన్ని అడ్డు పెట్టుకుని వైఎస్సార్‌సీపీ, జగన్‌పై బురదజల్లడమే చంద్రబాబు పని. మా పార్టీ నుంచి ప్రజలను దూరం చేయాలన్నదే చంద్రబాబు, లోకేష్ ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబు,లోకేష్ చేస్తున్నది చాలా నీచమైన రాజకీయం అని విమర్శలు గుప్పించారు. దేవాలయాలను, దైవాన్ని అడ్డుపెట్టుకుని ఘోరమైన తప్పిదాలు చేస్తున్న చంద్రబాబును దేవుడు కూడా క్షమించడు. ఎవరిపై కక్ష తీర్చుకుందాం..
ఎవరిని లోపల వేద్దామనేదే చంద్రబాబు ఆలోచన .చంద్రబాబు,లోకేష్ వైఎస్సార్‌సీపీపై కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని హితువు పలికారు.

# నేడు బీహార్‌లో రెండోదశ ఎన్నికలు




పాట్నా:బీహార్‌లో రెండో దశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొదటి దశలో 121 స్థానాల్లో పోలింగ్ జరుగగా.. మిగిలిన 122 స్థానాలకు రెండో దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ దశలో మొత్తం 1302 మంది అభ్యర్థులు తమ భవితవ్యాన్ని పరీక్షించుకోనున్నారు. సుమారుగా 4 కోట్ల మంది ఓటర్లు వారి గెలుపోటములను నిర్ధారించనున్నారు. రెండో దశలో భాగంగా పశ్చిమ చంపారన్, తూర్పు చంపారన్, సీతామర్హి, మధుబని, సుపౌల్, అరేరియా, కిషన్‌గంజ్ తదితర జిల్లాల్లో పోలింగ్ జరుగనుంది. పోలింగ్ నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు చేశారు. మొత్తం 4 లక్షల మంది పోలీసులు, పారా మిలిటరీ బలగాలను ఇందుకు వినియోగించారు. ఇప్పటికే సిబ్బంది పోలింగ్‌కు అవసరమైన సామాగ్రితో సంబంధిత బూత్‌లకు చేరుకున్నారు.తొలి దశలో మాదిరిగా ఈ దశలో కూడా నితీశ్ సర్కారులోని పలువురు మంత్రులు, ముఖ్య నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకో నున్నారు. ఈ ఎన్నికల్లో మహాగఠ్‌బంధన్, ఎన్డీయే కూటమిల మధ్యనే ప్రధాన పోటీ నెలకొని ఉంది. వీరితోపాటు కొత్తగా ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ, లాలూ యాదవ్ పెద్దకుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ నేతృత్వంలోని జన్‌శక్తి జనతాదళ్ పార్టీ బరిలో నిలిచాయి.

# ఢిల్లీ ఎర్రకోట వద్ద భారీ పేలుడు



న్యూఢిల్లీ: దేశ రాజధాని దిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నంబర్ 1 వద్ద పార్కింగ్ స్థలంలో నిలిపి ఉంచిన ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 8 మంది మృతి చెందగా 24 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే ప్రమాదం ఉంది. పేలుడు ధాటికి మృతదేహాలు ఛిద్రమయ్యాయి. సోమవారం సాయంత్రం 6.55 గంటలకు పేలుడు సమాచారం అందినట్లు అగ్నిమాపక శాఖ ప్రకటించింది. ప్రమాదం అనంతరం ఏడు అగ్నిమాపక వాహనాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. పేలుడు నేపథ్యంలో దిల్లీలో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. దిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సహా క్లూస్ టీమ్ ఘటనా స్థలికి చేరుకున్నాయి. ప్రమాదం అనంతరం స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది. పేలుడు ధాటికి చుట్టుపక్కనే ఉన్న పలు కార్లు, ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. కారులో ఉంచిన పేలుడు పదార్థాలను దూరం నుంచి ఎవరైనా రిమోట్ కంట్రోల్ సాయంతో పేల్చి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ప్రతి సోమవారం దిల్లీలోని పర్యాటక ప్రదేశాలు, మార్కెట్లకు సెలవు కావడంతో ప్రమాదం తీవ్రత తక్కువగా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ పేలుడు జరిగినప్పుడు నేను గురుద్వారా వద్ద ఉన్నాను. భారీ శబ్దం వినిపించింది. అదేంటో మాకు అర్థంకాలేదు. అంత పెద్దగా వినిపించింది. ఆ వాహనానికి సమీపంలో ఉన్న మరికొన్ని వాహనాలూ పూర్తిగా దగ్ధమయ్యాయఅని ఓ ప్రత్యక్ష సాక్షి వెల్లడించారు. పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. 7 ఫైరిరజన్ల సహాయంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఫోర్స్ కూడా ఘటనా స్థలికి చేరుకుంది. పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. దిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సంఘటనా స్థలానికి చేరుకుంది.

# జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా మద్యం..డబ్బుల పంపిణీ


హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇష్టారాజ్యంగా మద్యాన్ని ప్రవహింపజేస్తూ, విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేస్తుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. లక్షకు పైగా చీరలు, మిక్సీ గ్రైండర్లను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. వీటన్నింటికీ సంబంధించిన ఫొటోలు, వీడియో ఆధారాలను ఎలక్షన్ కమిషన్‌కు సమర్పించామని తెలిపారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను కోరామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి డబ్బులు పంపిణీ చేయడంపై హైదరాబాద్ బీఆర్కే భవన్‌లో సీఈవో సుదర్శన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంతమంది పోలీసులు, ఇతర అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారిపోయారని విమర్శించారు. వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. అధికార పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా జూబ్లీహిల్స్ ఓటర్లు తెలివైన వారు అని.. తగిన రీతిలో కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న అన్ని విషయాలను ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకొచ్చామని తెలిపారు. సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలను ఈసీకి అందజేసి.. ఆయా బూత్‌ల్లో కేంద్ర బలగాలను పెట్టాలని కోరామన్నారు. ముఖ్యంగా మహిళా పోలీసు అధికారులు, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లను నియమించి, లోపలికి వెళ్లే ఓటర్ల ఐడెంటిటీని గుర్తించాలని.. ఆ తర్వాతే వారిని పోలింగ్ బూత్‌లోకి అనుమతించాలని కోరామని తెలిపారు. ఓటర్ ఐడీ గుర్తించకుండా ఓటర్లను పోలింగ్ బూత్‌లకు పంపించకూడదని సూచించారు. మహిళా ఓటర్ల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని ఈసీని కోరామని హరీశ్‌రావు తెలిపారు. చాలావరకు ఫేక్ ఓటర్ ఐడీలను తయారుచేశారని.. దానికి సంబంధించిన వీడియోను ఎన్నికల ప్రధాన అధికారికి సమర్పించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగం, ఫేక్ ఐడీ కార్డుల వివరాలను ఎలక్షన్ అబ్జర్వర్లకు కూడా అందజేశామని పేర్కొన్నారు. తొత్తులుగా మారిన అధికారులపై తప్పకుండా చర్యలు చేపడతామని సీఈవో హామీ ఇచ్చారని తెలిపారు.అధికారంలోకి వచ్చిన ఈ రెండేండ్లలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై రివ్యూ పెట్టలేదని.. ఇవాళ వాటిపై రివ్యూ పెట్టడం ఎందుకు అని హరీశ్‌రావు ప్రశ్నించారు. మొదటి అసెంబ్లీలోనే ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని ఆయన గుర్తుచేశారు. వాళ్లు అధికారంలోకి వచ్చాక ఎన్నోసార్లు కేబినెట్ సమావేశం జరిగిందని.. అసెంబ్లీ జరిగిందని తెలిపారు.

## అందెశ్రీమృతికి మంత్రుల సంతాపం

### తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు

హైదరాబాద్: ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతిపై తెలంగాణ మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ కీలక పాత్ర పోషించారని వారు కొనియాడారు. ఈ మేరకు మంత్రులు ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ ప్రజాగాయకుడు అందెశ్రీ అకాల మరణంపై తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అందెశ్రీ హఠాన్మరణంపై మంత్రి సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి ఇది ఎప్పటికీ పూడ్చలేని లోటని పేర్కొన్నారు. మలిదశ ఉద్యమ కెరటమై, రాష్ట్ర సాధన ఆకాంక్షను కోట్లాది ప్రజల గుండెల్లో బలంగా నిలిపిన చారిత్రక గీతాన్ని అందించిన మహనీయుడు అందెశ్రీ అని కొనియాడారు. ఆయన కలం నుంచి జాలువారిన ప్రతి పదం, తెలంగాణ చరిత్రకు నిలువెత్తు సాక్ష్యమని తెలిపారు. ఆయన సాహితీ సంపద, ముఖ్యంగా జయ జయహే తెలంగాణ గీతం ఉన్నంత వరకు అందెశ్రీ మన గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోతారని కొనియాడారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ ప్రజాగాయకుడు అందెశ్రీ అకాల మరణంపై తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావంలో ఆయన రచనలు, గానం కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.ప్రముఖ కవి రచయిత, తెలంగాణ రాష్ట్ర గీతం సృష్టికర్త అందెశ్రీ మరణంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మృతిపై
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మల్లు భట్టి విక్రమార్క ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు



హైదరాబాద్: ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి చెందారు.
తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర సాధనలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందని గుర్తు చేశారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామని, అందెశ్రీతో కలిసి పంచుకున్న ఆలోచనలు, ఆయనతో తనకున్న అనుబంధాన్ని సీఎం ఈ సందర్భంగా స్మరించుకున్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ... ఆయన మరణం పట్ల ముఖ్యమంత్రి తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. స్వరాష్ట్ర సాధనలో, జాతిని జాగృతం చేయడంలో ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు.
అందెశ్రీ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.
ప్రముఖ కవి, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీకి అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని చీఫ్ సెక్రెటరీకి ఆదేశాలు జారీ చేశారు.

# ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం



న్యూఢిల్లీ: తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. ఫిరాయింపు ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ముగిసినా, ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ పిటిషన్ దాఖలు చే సింది. ఈ పిటిషన్‌ను త్వరగా విచారణకు స్వీకరించాలని అభ్యర్థించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై జూలై 31న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని బీఆర్ఎస్ తన పిటిషన్‌లో గుర్తుచేసింది. అక్టోబర్ 31వ తేదీ లోపు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించిందని తెలిపింది. అత్యున్నత స్థానం ఇచ్చిన గడువు ముగిసినప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. దీంతో ఇంకా ఫిరాయింపు నేతలు ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నారని చెప్పింది. అందుకే మరోసారి అత్యున్నత స్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని చెప్పింది. ఈ విషయంలో ప్రొసీడింగ్స్ ఆలస్యం చేస్తే.. వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవచ్చని సుప్రీంకోర్టు గతంలోనే చెప్పిందని బీఆర్ఎస్ తెలిపింది. ఇంకా ప్రొసీడింగ్స్ ఎవిడెన్స్ స్టేజిలోనే ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ తరఫు న్యాయవాదులు తెలిపారు. చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి రిటైర్ అయ్యేంతవరకు ఈ ప్రక్రియను సాగదీయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ వాదనలు విన్న సీజేఐ.. నవంబర్ 24తో సుప్రీంకోర్టు ముగిసినట్లు కాదని స్పష్టం చేశారు. వచ్చే సోమవారం ఈ కేసు విచారణ జరుపుతామని తెలిపారు.

# అత్యాధునికంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్






హైదరాబాద్: శంషాబాద్ విమానాశ్రయం మాదిరిగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దుతున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో అధునాతనంగా రూపుదిద్దుకోబోఓతోందని అన్నారు. వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా ఆధునీకరణ పూర్తవుతుందని అన్నారు. సోమవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం.. మీడియాతో ఆయన మాట్లాడారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను మెట్రో మార్గంతో అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు. రూ.715 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు సాగుతున్నాయి. స్టేషన్‌ను 1.65 లక్షల చ.మీ మేర కొత్తగా నిర్మిస్తున్నాం. ఈ స్టేషన్‌కు నిత్యం 1.97లక్షల ప్రయాణికులు వస్తుంటారు. 2.70లక్షల మంది ప్రయాణికుల అవసరాలకు తగినట్లు నిర్మిస్తున్నాం. నడుస్తున్న రైళ్లు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పనులు చేయాల్సి వస్తోంది. ఈ స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఉంటాయి. రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు కూడా ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది డిసెంబర్‌లోపు ప్రధాని మోదీ చేతుల మీదుగా ఆధునిక సికింద్రాబాద్ స్టేషన్‌ను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాంఅని కిషన్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పునర్నిర్మిస్తున్నట్లు కిషన్ రెడ్డి ప్రకటించారు. దక్షిణ భారత దేశంలోనే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని ఆయన పేర్కొంటూ.. అమృత్ భారత్ పథకం కింద రూ. 714 కోట్లతో ఈ స్టేషన్‌ను ఆధునీకరిస్తున్నామని, ఇప్పటికే 50 శాతం పనులు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం 1,97,000 మంది ప్రయాణికులు రోజువారీగా ఈ స్టేషన్‌కు వస్తున్నారని, ప్రతి గంటకు సుమారు 23 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ.. పనుల వేగం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. నూతన నిర్మాణాలలో భాగంగా సౌత్ మెయిన్ బిల్డింగ్, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్, ట్రావెలర్ తో కూడిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. సౌత్ సైడ్ బ్లాక్ నిర్మాణం రాబోయే నాలుగు నెలల్లో పూర్తి అవుతుందని, మొత్తం పునర్నిర్మాణ పనులను 13 నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ స్టేషన్‌ను 3 ఎకరాల విస్తీర్ణంలో 3 వేల మంది కూర్చునే విధంగా నిర్మిస్తున్నామని.. ఇది శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మాదిరిగా అత్యాధునికంగా ఉండనుందని ఆయన పేర్కొన్నారు. నవీకరించబడిన స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు అందుబాటులోకి రానున్నాయి. అంతేకాకుండా, రెండు సబ్ స్టేషన్లు, అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ సిస్టమ్, 5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఎ÷–లాంట్, 5 లక్షల లీటర్ల సీవేజ్ ట్రీట్‌మెంట్ ఎ÷–లాంట్ వంటి సదుపాయాలు ఉండనున్నాయి. రోజుకు 2,70,000 మంది ప్రయాణికులు వచ్చినా సేవలు అందించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.

# రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు



అమరావతి:ఖ రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. క్వాంటం కంప్యూటింగ్ విధానానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశమైంది. దాదాపు మూడున్నర గంటల పాటు సాగిన ఈ భేటీలో.. సుమారు అజెండాలోని 70 అంశాలపై చర్చించారు. అనంతరం క్యాబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. క్వాంటం కంప్యూటింగ్ సంస్థలు, నిపుణులు, క్వాంటం కంప్యూటింగ్ విడిభాగాల సంస్థలకు ఏపీ కేంద్రంగా మారుతోందన్నారు. ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించడమే క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్ లక్ష్యమన్నారు. 5 వేల మంది నిపుణులు, స్టార్టప్‌లు రాష్ట్రానికి వస్తాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా విశాఖలో రహేజా సంస్థ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.విశాఖ జిల్లా కాపులుప్పాడలో పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. తిరుపతి, ఓర్వకల్లులో పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. డెడికేటెడ్ డ్రోన్ ఇండస్ట్రీస్ ఏర్పాటుకు ఓర్వకల్లులో 50 ఎకరాల కేటాయింపు చేశారు.
నెల్లూరులో ఫైబర్ సిమెంట్ ప్లాంటు కోసం బిర్లా గ్రూప్‌నకు భూమి కేటాయింపునకు కేబినేట్ ఆమోదించింది.
ఓర్వకల్లులో సిగాచి ఇండస్ట్రియల్ లిమిటెడ్ సింథటిక్ ఆర్గానిక్ ప్లాంట్‌కు 100 ఎకరాల కేటాయింపు చేశారు.
అనకాపల్లి జిల్లాలో డోస్కో ఇండియా లిమిటెడ్‌కు 150 ఎకరాల కేటాయింపునకు అనుమతి ఇచ్చింది. కృష్ణా జిల్లా బాపులపాడులో 40 ఎకరాల్లో వేద ఇన్నోవేషన్ పార్కు ఏర్పాటు కానుంది. అనంతపురంలో టీఎంటీ బార్ ప్లాంట్‌కు 300 ఎకరాలకుపైగా కేటాయింపునకు ఆమోదం దక్కింది. రాష్ట్రంలో డిజిటల్ అనుసంధాన స్పేర్ వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. ప్రతి మండలంలో 20–30 వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. వర్క్ స్టేషన్లు ఏర్పాటు
చేసేవారికి ప్రభుత్వ ఆర్థిక సాయం అందించనుంది. విశాఖలో ఐటీ సంస్థల ఏర్పాటు ప్రతిపాదనలకు ఆమోదం ఇచ్చింది. విశాఖలో రియాల్టీ లిమిటెడ్ ఐటీ పార్కు ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

# రాష్ట్రంలోని పేదలందరికీ గృహ సదుపాయం

అమరావతి: రాష్ట్రంలోని పేదలందరికీ గృహ సదుపాయం కల్పించే విషయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. నివాస స్థలం లేని వారందరి అర్హుల జాబితా రూపొందించి అందరికీ హౌస్ సైట్స్ దక్కేలా చూడాలన్నారు. సంవత్సరంలోగా నివాస స్థలం లేని వారికి లబ్ది చేకూరేలా ప్రభుత్వ చర్యలు ఉండాలని సూచించారు. ప్రభుత్వం చేసే మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలో మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు కూడా బాధ్యత తీసుకునేలా ఇన్చార్జ్ మంత్రులు చొరవ చూపాలని సీఎం దిశానిర్దేశర చేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం విషయంలో జాప్యం తగదని అన్నారు. త్వరితగతిన సమస్యల పరిష్కారానికి సరైన విధానం రూపొందించాలని సూచించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సోమవారం మంత్రివర్గ సమావేశంలో పలు అంశాలపై మంత్రులతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు సీఎం చంద్రబాబు. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి పనులపై మంత్రులకు దిశానిర్దేశర చేశారు. వైజాగ్ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ ద్వారా యువతకు మనం ఏం చేస్తున్నామో తెలియజేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. పాఠశాలల్లో వాళ్లకు ఎవరికైన ఆసక్తి ఉంటే
వాళ్ళు ఈ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ చూసే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకోసం మంత్రులు
పనిచేయాలన్నారు. పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు ఉప రాష్ట్రపతి వస్తున్నారని.. పుట్టపర్తిని ఆధ్యాత్మిక కేంద్రంగా చేయాలని సూచించారు. ఈ సమ్మిట్‌కు ప్రెసిడెంట్, ప్రధాని, వైస్ ప్రెసిడెంట్, గవర్నర్లు, ముఖ్యమంత్రులు, చాలామంది వస్తున్నారని చెప్పారు. కూటమి ఎమ్మెల్యేలు ఎవరైనా తప్పు చేస్తుంటే.. ఇన్‌చార్జి మంత్రులు జోక్యం చేసుకుని సరిచేయాలని దిశానిర్దేశర చేశారు. విషయాన్ని కూటమి ఎమ్మెల్యేలకు మంత్రులే వివరంగా చెప్పాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు.

ఉత్తేజిత దినపత్రిక



## శ్రీకాళహస్తి ఆలయ చైర్మెన్ కు అభినందనలు తెలిపిన ఏపిఎంఎఫ్ ప్రధాన కార్యదర్శి డిల్లిబాబు రెడ్డి

**శ్రీకాళహస్తి, ఉత్తేజిత ప్రతినిధి, నవంబర్10**



శ్రీకాళహస్తి ఆలయ నూతన పాలకమండలి చైర్మెన్ గా నియమింపబడిన కొటే సాయి ప్రసాద్ ను కలిసి అభినందనలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపిఎంఎఫ్) రాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి డిల్లిబాబు రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కల్లుపల్లి సురేంధర్ రెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షులు శివమూర్తి, సంయుక్త కార్యదర్శి గాదె మునిచంద్ర రెడ్డి, బాల మురళి గౌడ్, బాలు, రాజేష్ తదితరులు. ఈ సందర్భంగా డిల్లీబాబు రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి స్వామి వారి ఆలయ అభివృద్ధికి మీడియా పరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని చెబుతూ నూతన పాలకమండలికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా డిల్లీబాబు రెడ్డికి స్వామి వారి చిత్ర పటాన్ని అందజేసిన చైర్మెన్ కొట్టే సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అందరి సహాయ సహకారాలు తీసుకొని ముందుకెలుతామన్నారు.

## మనోబంధు కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**మానసిక సమస్యలతో బాధపడుతూ రహదారులపై తిరుగుతున్న వ్యక్తుల రక్షణ పునరావాసమే లక్ష్యం**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,నవంబర్ 10**



రాష్ట్రవ్యాప్తంగా మానసిక సమస్యలతో బాధపడుతూ రహదారులపై తిరుగుతున్న వ్యక్తుల రక్షణ, పునరావాసమే లక్ష్యంగా మనోబంధు ఫౌండేషన్ ఏపి రెడ్ క్రాస్ తో సంయుక్తంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మనోబంధు కార్యక్రమ పోస్టర్ ను రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా. దగ్గుమాటి శ్రీహరిరావు, జిల్లా కార్యదర్శి డా. జి.ప్రధీత్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బాలకృష్ణ నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై తిరుగుతున్న మానసిక రోగులను గుర్తించి, వారిని సురక్షితంగా రక్షించి, కడపలోని పునరావాస కేంద్రానికి తరలించి చికిత్స అందించి, మళ్లీ సమాజంలోకి చేర్చడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. మనో బంధు ఫౌండేషన్ రాష్ట్రవ్యాప్తంగా తిరిగే మానసిక రోగులను గుర్తించి, తక్షణ చర్యలు తీసుకుని, ప్రత్యేక అంబ్యులెన్స్ లో కడప పునరావాస కేంద్రానికి తరలిస్తోందని, అక్కడ వారికి వైద్యం, మానసిక చికిత్స, సామాజిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యం మెరుగుపడిన తరువాత వారిని కుటుంబ సభ్యుల వద్దకు లేదా సమాజంలోకి తిరిగి చేరుకునేలా ఫౌండేషన్ సహకరిస్తోందని తెలిపారు. బలహీన వర్గాల జీవనగౌరవాన్ని పునరుద్ధరించే దిశలో ఇది ఒక అర్ధవంతమైన అడుగని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 12న నిర్వహించు ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**ప్రజా ఉద్యమం కార్యక్రమం పోస్టర్లను విడుదల చేసిన వైసిపి నాయకులు.**

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**



ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 12వ తేదీన నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ నందు మాజీ శాసన సభ్యురాలు కంగాటి శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించు ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్,వైసీపీ సేవాదళ్ జిల్లా నాయకులు తుగ్గలి మోహన్ రెడ్డి,మండల అధ్యక్షుడు అట్లా గోపాల్ రెడ్డిలు తెలియజేశారు.ఈ సందర్భంగా సోమవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి నందు ప్రతాపరెడ్డి నివాసం నందు ప్రజా ఉద్యమం కు సంబంధించి పోస్టర్లను వారు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ పేరుతో పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని విరమించుకోవాలని వారు తెలియజేశారు. ప్రభుత్వానికి కనువిప్పు కలిగే వరకు ఈ ప్రజా ఉద్యమం ఆగదని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కావున 12న జరిగే ప్రజా ఉద్యమం కార్యక్రమానికి మండల పరిధిలోని గల వైఎస్ఆర్సిపి నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాతన మోహన్ రెడ్డి, తుగ్గలి ఎంపీటీసీ రాజు,మాజీ సర్పంచ్ పురుషోత్తం,మామిళ్ళకుంట సత్యప్ప, అమీనాబాద్ మాజీ సర్పంచ్ రామాంజనేయులు,బాట తాండ సర్పంచ్ గౌరవ సలహాదారుడు రాము నాయక్,గిరిగేట్ల విష్ణువర్ధన్ రెడ్డి తదితర మండల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవంబరు 14న తిరుపతిలో కార్తీక దీపోత్సవం

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, నవంబర్10.**



పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని టిటిడి ఆధ్వర్యంలో నవంబరు 14వ తేదీన తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనం మైదానంలో కార్తీక దీపోత్సవం జరగనుంది. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు జరగనున్న ఈ కార్యక్రమాన్ని శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది.ఇందుకోసం పరిపాలన మైదానంలో కార్తీక దీపోత్సవాలు నిర్వహించేందుకు టిటిడి విస్తృత ఏర్పాట్లు చేపడుతోంది.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రామలింగాయపల్లి గ్రామంలో కోటి సంతకాల కార్యక్రమం

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**



మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీకారం చుట్టారు.సోమవారం రోజున మండల పరిధిలోని గల చెన్నంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గల రామలింగాయపల్లె గ్రామంలో తుగ్గలి మండల జడ్పిటిసి పులికొండ నాయక్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రంగనాథ్ రెడ్డి,ఓ.జనార్ధన్ రెడ్డి,నాగి రెడ్డి, ఉసేన్ పీర,రంజాన్ వలి,చెన్నంపల్లి సుంకన్న లు గ్రామ ప్రజల ద్వారా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వలన ప్రజల ఆరోగ్యం కు భద్రత లేకుండా పోతుందని వారు తెలియజేశారు. మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నడపడం ద్వారా పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు మరియు ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని వారు తెలియజేశారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ జరిగితే పెద్ద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందని,ఫీజుల భరించలేక పేద ప్రజలకు భారమవుతుందని,నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులో లేకుండా పోతుందని,ప్రజా ఆరోగ్య వ్యవస్థ క్షీణిస్తుందని వారు ప్రజలకు తెలియజేసి ప్రజల నుండి సంతకాలను సేకరించారు. కోటి సంతకాల కరపత్రాలను సేకరించి వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ కు అందజేసి,మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిలిపివేసే విధంగా చర్యలు చేపడతారని వారు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి సాఫ్టాల్ పోటీలకు కంబదహాల్ విద్యార్థులు ఎంపిక

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ నవంబర్ 10**



రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ పోటీలకు సి.బెళగల్ మండలం కంబదహాళ్ గ్రామానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు అండర్ 17, 14 విభాగాలలో ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర తెలిపారు. నవంబర్ 7వ తేదీ జరిగిన జిల్లా స్థాయి సాఫ్ట్బాల్ పోటీలలో కంబదహాళ్ గ్రామానికి చెందిన రాకేష్, ప్రత్యూష అండర్ 14 విభాగంలో ఎంపికయ్యారని అలాగే అండర్ 17 విభాగంలో యేసు రత్నం , స్టాండ్ బాయ్ గా శైలజ ఎంపికయ్యారని తెలిపారు. అండర్ 17 లో ఎన్నికైన విద్యార్థిని విద్యార్థులు ఈనెల 19వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని, అండర్ 14 ఈ విభాగంలో ఎన్నికైన విద్యార్థులు కడప జిల్లా పులివెందులలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడం పట్ల సోమవారం ప్రధానోపాధ్యాయుడు అభినందన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ఆదాం భాష ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మారుమూల ప్రాంతానికి చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపి కావడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు, మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు. విద్యార్థులు చదువుతోపాటు, క్రీడలలోని సమానంగా రాణించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, జనార్ధన్, జిలాని భాష, మరియు గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు.

## దళితుల స్మశాన వాటికను కాపాడాలని తహసిల్దార్ జి.సుభద్రమ్మ, వినతి పత్రం సమర్పించిన ప్రజా సంఘాల నాయకులు

**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి)**



నవంబర్ 10వ తేదీన మండల కేంద్రమైన పాములపాడులోని, దళితుల స్మశాన వాటికను కాపాడాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు కలబండి.అంకన్న, సోషల్ వర్కర్ కలబండి.నాగరాజు, మాల మహానాడు జాతీయ నాయకులు అబ్రహం, బాలస్వామి లు దళితులతో కలిసి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన పిజిఆర్ ఎస్ లో తహసిల్దార్ జి.సుభద్రమ్మకు, ఎంపీడీవో-ఎన్.చంద్రశేఖర్ లకు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డివిఎంసి మెంబర్- ఎల్.నాగరాజు, సోషల్ వర్కర్ కే.నాగరాజు, మాల మహానాడు నాయకులు ఎన్.అబ్రహం, కే.అంకన్న, కే.బాలస్వామి లు మాట్లాడుతూ నంద్యాల జిల్లా పాములపాడు మండల కేంద్రంలో ఉన్న సర్వేనెంబర్ 346లో విస్తరణ 1.85 సెట్ల స్థలాన్ని కాపాడాలని వారన్నారు. 2023 సంవత్సరంలో గతంలో ఈ మండలంలో పనిచేసిన తహసిల్దార్ ఇండస్మెంటు ఇవ్వడం జరిగిందిన్నారు. మళ్లీ ఇప్పుడు కబ్జాకు గురవుతుందని వెంటనే దళితుల స్మశానవాటికను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రభుత్వము ప్రతి గ్రామంలో స్మశాన వాటికలకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చుట్టూ కాంపౌండ్ వాల్స్ నిర్మించుకొవచ్చునని ఆదేశాలు జారీ చేసిన ఇంతవరకు ప్రభుత్వ అధికారులు అటువైపు అడుగులు వేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో ఎకరా రెండు ఎకరాలు దళితుల స్మశాన వాటికలు ఉన్నాయని, ఆ స్మశానవాటికలకు భద్రత కరువైందని వారు అన్నారు. వెంటనే ఉపాధి హామీ అధికారులు చర్యలు

తీసుకొని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే జిల్లాలో ఉన్న ఎస్సీ స్మశాన వాటికలకు కాంపౌండ్ వాల్స్ నిర్మించాలని, లేదంటే జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్-జి.రాజకుమారి గణియా కి ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాములపాడు ఎస్సీ కాలనీల ప్రజలు వ్యాసు, ఏసన్న, వెంకటేశ్వర్లు, ఈశ్వరయ్య, తిలక్, రఘు స్వర్ణ రాజు, రామదాసు, చిన్న నాగన్న, మల్లికార్జున, నాగన్న, మోషే, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా హక్కుల కోసం పిడిఎస్యు నిరంతర కృషి

**డి ఎస్ యు రాష్ట్ర 24వ మహాసభలు జయప్రదం చేయండి.**

**పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి రఫీ**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్ 10 :**




రాష్ట్రంలో పిడిఎస్యు విద్యార్థుల కోసం నిరంతరం కృషి చేస్తూ అండగా ఉంటుంది. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడి ఎస్ యు) రాష్ట్ర 24వ మహాసభలు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో నవంబర్ నెలలో 28,29వ తేదీ న జరుగుతున్న సభను విజయవంతం చేయాలని పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి రఫీ పిలుపునిచ్చారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలో పిడిఎస్ యు కార్యాలయంలో పిడిఎస్యు జిల్లా కార్యదర్శి పి.మద్రిస్వామి అధ్యక్షతన గోడ పత్రికలు విడుదల చేయడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పీ డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి రఫీ హాజరై వారు


మాట్లాడుతూ పిడి ఎస్ యు గత 51 సంవత్సరాలుగా విద్యార్థుల హక్కుల కోసం సమాజ మార్పు కోసం పిడి ఎస్ యు నిరంతరం కృషి చేస్తుంది అన్నారు.జాతీయంగా, అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలు పైనా, సామ్రాజ్యవాద విషసంస్కృతికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు నిర్వహించిందని అన్నారు. ఎన్నికల సమయంలో విద్యార్థులకు అనేక హామీ ఇచ్చి మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద విద్యార్థుల కష్టాలు తీరుస్తామని చెప్పి నేటికీ హామీలు నెరవేర్చలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కగానే రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అసెంబ్లీ సమావేశాలో తుతు మంత్రంగా విడుదల చేసిన హామీలు పేపర్ పేపర్ ప్రకటనకే పరిమితమయ్యాయి అని మండిపడ్డారు.రాష్ట్రంలో వైసిపి మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తుందని ప్రతిపక్షంలో గగ్గోలు పెట్టి

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 100% మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తున్నారని మండిపడ్డారు.
ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమై వసతులు, ఆహారం,సరిపడ గదులుగాని బాత్రూములు లేనందున విద్యార్థులు
తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

ఉన్నత విద్యను దూరం చేసే విధంగా వైసిపి ప్రభుత్వం జీవో నెంబర్ 77 తీసుకుని వస్తే ఆ జీవన రద్దు చేస్తామన్న కూటమి ప్రభుత్వం నిమ్మకు మీరేతిన్నట్లు వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న టీచర్ లెక్చరర్ ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేసి సంక్షేమాలలో ధరలధరల మిస్ క్లాస్మేట్ చార్జింగ్ పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు డివిజన్ అధ్యక్షులు జేబీబుల్లా,డివిజన్ సహాయ కార్యదర్శి సాయి,ఆసిఫ్ అహ్మద్, అరవింద్,ఉపాధ్యక్షులు మల్లీ,అభి,యువరాజు,శ్రీను పాల్గొన్నారు.

## వేంపెంట గ్రామంలో ఘనంగా కామ్రేడ్ చంద్ర.పుల్లారెడ్డి 41వ వర్ధంతి కార్యక్రమం

**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి )**





నవంబర్ 10వ తేదీన నంద్యాల జిల్లా పాములపాడు మండలం వేంపేట గ్రామంలో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను
పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ సభకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శి వై.నరసింహులు అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కామ్రేడ్ చిట్టిపాటి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యవసాయాన్ని, కార్పొరేట్ కంపెనీలకు ఇస్తూ, దేశ సంపదను ఖనిజ వనరులను కార్పోరేట్ల చేతులలో పెడుతూ, రెండోవైపు కార్మికులకు పని గంటలు పెంచుతూ, పెట్టుబడిదారులకు కట్టు బానిసలను కావించే విధానాలకు వ్యతిరేకంగా పోరాడడమే మన ముందున కర్తవ్యమని ఆయన అన్నారు.

ప్రతిఘటన పోరాట నిర్మాత, విప్లవోద్యమ అగ్ర నాయకులు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సందర్భంగా వెంపెంటలో జరిగిన సభలో అయన ఉపన్యాసించారు

కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి వెలుగోడులో జన్మించి, ఇంజనీరింగ్ విద్యను మధ్యలో వదిలేసి విప్లవొద్యమానికి అంకితం అయ్యారన్నారు.1952లో నందికొట్కూరు శాసనసభ్యులుగా రాయలసీమ కరువుకాటకాలపైన, నీటి సమస్యలపైన మద్రాస్ అసెంబ్లీలో ఏడు గంటలు సుదీర్ఘ ఉపన్యాసం చేశారన్నారు. పేద ప్రజల భూముల కోసం వారి హక్కుల కోసం పోరాడి తంగడంచ, రాపులచెరువు1000 ఎకరాలు పగిడ్యాల, లక్ష్మాపురం తదితర గ్రామాలకు పంపిణీ చేయడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. భూమి భుక్తి -విముక్తి కోసం సాయుధ పోరాటమే మార్గమని భావించి 1969 నవంబర్-9 వ తేదీన గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో సాయిద దళాలు
నిర్మించారు.

ఆ సిద్ధాంత వెలుగులో గోదావరి లోయ ఇరువైపులా ఐదు లక్షల ఎకరాలు అటవీ భూములను ఆదివాసులు పంపిణీ చేసుకోవడంలో ఆయన కీలక భూమిక వహించారు. కర్నూలు జిల్లా కార్యదర్శిగాను, రాష్ట్ర కమిటీ సభ్యుడిగాను, కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి గాను అంచలంచలుగా ఎదిగి విప్లవొద్యమానికి నాయకత్వం వహించారు. భారత దేశంలో చీలికలు గురైన విప్లవోద్యమాన్ని ఐక్యం చేయడంలో మహత్తరమైన కృషిని కొనసాగించారని అన్నారు. దానిలో భాగంగా చర్చలకు బెంగాల్ వెళ్లి గుండెపోటుతో నవంబర్-9వ తేదీన అమరులయ్యారు. భారతదేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలను ప్రతిపాదికగా ప్రజా ఉద్యమం తీవ్రతరం చేయడమే కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి కి మనం అర్పించే నిజమైన నివాళిని కామ్రేడ్ చిట్టిపాటి వెంకటేశ్వర్లు విప్లవ జోహార్లు అర్పించారు.

ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కే.అరుణ్ కుమార్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కర్నూలు జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఐ ఎఫ్ టి యు నంద్యాల జిల్లా అధ్యక్షులు పి.మజీద్ మియా, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్, పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, పి డి ఎస్ యు నంద్యాల జిల్లా కార్యదర్శి రాంబాబు, జిల్లా నాయకులు ఆది, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఆనంద్, పిడిఎస్యు నాయకులు మహేంద్ర, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు స్వాములు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కే.గోవింద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నందవరం లో ఉన్న రెయిన్బో పాఠశాలను సీజ్ చేయాలి

## కర్నూల్ కలెక్టర్ గారికి వినతి పత్రాన్ని అందజేసిన విద్యార్థి సంఘ నాయకులు

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి



ఎమ్మిగనూరు నవంబర్ 10 సోమవారం
నందవరం మండలం లో ఉన్న రెయిన్బో పాఠశాల ను సిజ్ చేయాలి అని ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రిది , ఆర్ యూ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ లు జిల్లా కలెక్టర్ సిరి గారికి వినతిపత్రం ని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందవరం మండలంలో ఉన్నటువంటి రైన్బో పాఠశాలకు ప్రభుత్వం నుంచి సరైన అనుమతులు లేవని, ముఖ్యంగా పాఠశాల మీద నుండి విద్యుత్ తీగల వెళ్లడం జరిగింది పాఠశాల రేకుల షెడ్లు లో నడపడం వలనా ఆ రేకుల షెడ్లకు విద్యుత్ తీగల కేవలం రెండు అడుగు దూరం మాత్రం ఉందని వర్షాలు గాని ఈదురు గాలులు వస్తే ఆ విద్యుత్ తీగలు రేకుల షెడ్లు తాకే అవకాశం ఉందని దాని వల్ల పెద్ద ఎత్తున ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పాఠశాలలో విద్యార్థులను ఇరుకు గదులలో రేకులు షెడ్లు కింద కూర్చోబెట్టడం జరుగుతుంది అని అదేవిదంగా పాఠశాలలో 400 మంది విద్యార్థుల కోసం కేవలం నాలుగు మరుగుదొడ్లు మాత్రం ఉన్నాయని. పాఠశాలలో బస్సులకి ఫిట్నెస్ లేవని అలాగే ఆటోలో వ్యాన్లులో విద్యార్థుల ను తరలిస్తారని అదేవిధంగా సరైన వసతులు లేకపోయినా విద్యార్థుల తల్లిదండ్రులు నుండి వేలకు వేలు ఫీజులు వసూలు చేయడం జరుగుతుంది. ఈ విషయంపై గతంలో విద్యాధికారులకి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వారు అన్నారు. అనంతరం కలెక్టర్ గారు దానికి సానుకూలంగా స్పందించి డీఈవో గారికి మరియు విద్యుత్ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

# పిజిఆర్ఎస్ కు రెండు దరఖాస్తులు

సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్



సి.బెళగల్ మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు రెండు దరఖాస్తులు వచ్చాయని తహసిల్దార్ వెంకటలక్ష్మి తెలిపారు. రెండు దరఖాస్తులు కూడా పోలకల్, సంగాల గ్రామాల నుంచి ఆన్లైన్ కు సంబంధించినవని తెలిపారు. పిజిఆర్ఎస్ దరఖాస్తులను, రైతుల భూ సమస్యలను సకాలంలో పరిష్కరించాలని వీఆర్వోలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్, ఆర్ ఐ తరుణ్, వీఆర్వోలు పాల్గొన్నారు. అలాగే ఎంపీడీఓ కార్యాలయం నందు ఎంపీడీఓ రాణెమ్మ, అధికారులతో కలిసి పీజిఆర్ఎస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గోనే నాయక్, డిప్యూటీ ఎంపీడీఓ మహేశ్వరి, ఎంఈఓ జ్యోతి, హౌసింగ్ ఏఈ సుమంత్, ఏపీఓ రామన్న తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ బాలికల స్కూల్ ఆకస్మిక తనిఖీ :ఎమ్మెల్యే గిత్త జయసూర్య

## : వంట గదులు మధ్యాహ్న భోజనం పరిశీలన

ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్10:



నందికొట్కూరు నియోజకవర్గం జూపాడుబంగ్లా మండల పరిధిలోని ఏపీ మోడల్ బాలికల స్కూలులో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల ఆరోగ్యలతో చెలగాటమాడితే సహించాలని అన్నారు. ఆకస్మిక తనిఖీల్లో భాగంగాపాఠశాలలోని వంట గది, ఇతర గదులు మరియు పరిసరాల పరిశు భ్రతను విద్యార్థులు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాల పరిసరాలు, ముఖ్యంగా వంట గది పరిశీలించారు. వంటగదులు అపరిశు భ్రంగా ఉండడంతో సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో సమావేశమై కలిసి భోజనం చేశారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెసుకున్నారు. విద్యార్థులకు, సామర్థ్యానికి సరిపడా మధ్యాహ్న భోజనాలు లేకపోవడంపై సంరక్షకురాలుని వసతి గృహాలకు సంబంధించి నిర్వహణను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

స్కూల్ సౌకర్యాలపై అందిన ఫిర్యాదుల మేరకే ఆకస్మికంగా తనిఖీ అని సంబంధిత అధికారులతో అన్నారు, వసతి గృహ సంరక్షణపై ఉన్నతాధికారికి ఫోన్లో ఫిర్యాదు చేసి మునుముందు ఇలాంటి సంఘటన జరగకుండా చూసుకోవాలని ప్రిన్సిపాల్ కు తెలియజేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కార దిశగా సిబ్బంది అడుగులు వేయాలని లేకుంటే ఉపేక్షించే లేదని సిబ్బందికి తెలియజేశారు.

# బీహార్‌లో రాహుల్ ఓట్ చోరీ పనిచేసేనా?




బీహార్ ఎన్నికలు ఓ రకంగా బిజెపికన్నా రాహుల్‌కే ప్రతిష్ఠాత్మకంగా భావించాలి. ఓట్ చోరీ పేరుతో మన ఎన్నికల వ్యవస్థను అప్రతిష్టపాలు చేసిన వ్యక్తిగా రాహుల్ చరిత్రలో నిలిచపోయారు. ఆయన మోడీ పాలన పై చేస్తున్న విమర్శలను సహేతుకంగా తీసుకోవచ్చు. కానీ ఓట్ చోరీ పేరుతో వ్యవస్థను బద్నాం చేస్తూ వచ్చారు. ఆయన అమెరికా వెళ్లి వచ్చినప్పుడల్లా ఏదో అంశం మీద రచ్చచేస్తూనే ఉన్నారు. పంజాబ్‌లో రైతులను రెచ్చగొడుతూనే వచ్చారు. అధికార లేమితో కాంగ్రెస్ నానాయాగీ చేస్తోందని చెప్పుకోవచ్చు. అలాగే తమ యూపిఎ పాలనలో అక్రమాలపై నోరు మెదపడం లేదు. బీహార్‌లో కాంగ్రెస్ ఎన్నటికీ విజయం సాధించే అవకాశం లేదు. బీహార్‌లో తొలిద ముగిసింది. రెండోదశ మంగళవారం ఎన్నికలు జరుగబోతు న్నాయి. ఈ క్రమంలో తమదే అధికారం అని చెబుతున్న రాహుల్, ఓడిపోతే ఓట్‌చోరీతో మరింత యాగీ చేయాలన్న బలమైన వ్యూహంతో ఉన్నారు. ఇకపోతే ఇప్పటికే 9సార్లు సిఎంగా గెలిచిన నితీశ్ కుమార్‌కు ఓ రకంగా ఇవి చివరి ఎన్నికలని భావించాలి. గెలిస్తే పదోసారి సిఎంగా ప్రమాణం చేస్తారా లేదా అన్నది చూడాలి. 2020 అసెంబ్లీ ఎన్నికలలో జనతాదళ్ ఓట్ల వాటా 15 శాతంగా ఉన్నది. నితీశ్ మళ్లీ అధికారానికి రావడానికి ఇది విశేషంగా తోడ్పడింది. 2005 నుంచి ప్రతి ఎన్నికల్లోను రెండు వర్గాలు నితీశ్‌కు పూర్తి మద్దతునిస్తున్నాయి. మహిళలు, బాగా వెనుకబడిన కులాలవారు నితీశ్‌కు మద్దతునిస్తున్నారు. మహిళా ఓటర్ల శక్తిని జాతీయ రాజకీయ పక్షాలు కనుగొనక ముందే నితీశ్‌కుమార్ మహిళా ఓటర్ల ఆదరాభిమానాలను బాగా చూరగొన్నారు. మృదుభాషిగా పేరున్న నితీశ్ తన ప్రత్యర్థిగా మారిన స్నేహితుడు, పల్లెటూరి మనిషిలా వ్యవహరించే లాలూప్రసాద్‌కు పూర్తిగా భిన్నమైన వ్యక్తి. ఈ కారణంగానే మహిళా ఓటర్లను నితీశ్ ఆకట్టుకున్నారు. అచంచలమైన కుల సంబంధిత విధేయతలతో పాటు మహిళా ఓటర్ల మద్దతు నితీశ్ విజయాలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. 2005లో నితీశ్ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు చదువుకుంటున్న బాలికలు అందరికీ ఉచిత సైకిళ్లు పంపిణీ చేశారు. ఆనాడు లబ్ధి పొందిన బాలికలు ఇప్పుడు వయోజన ఓటర్లుగా ఉన్నారు. ఆ మహిళా ఓటర్లే నితీశ్ నాయకత్వానికి, అధికార ప్రాభవానికి వెన్నుదన్నుగా ఉన్నారని చెప్పకతప్పదు. ఈ కారణంగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నితీశ్‌ను ఎన్‌డిఎ పక్షాన ఉంచుకునేందుకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. తనను వ్యతిరేకించిన వారిని క్షమించే అలవాటు లేని మోదీ, ఒకప్పుడు నితీశ్ తనను తీవ్రంగా వ్యతిరేకించారన్న వాస్తవాన్ని పూర్తిగా విస్మరించడం వెనక బీహార్ ప్రయోజనాలే ముఖ్యమని గుర్తించారని చెప్పకతప్పదు. బిహార్‌లో బీజేపీ ఎదుగుదలకు నితీశ్‌తో పొత్తు తప్పనిసరని ప్రధానమంత్రి గ్రహించారు. మరోమారు బీహార్‌లో ఎన్‌డిఎ విజయం సాధిస్తే.. సమీప భవిష్యత్తులో బిహార్‌లో కూడా ఏక్‌నాథ్ షిండే లాంటి తిరుగుబాటు సంభవించే అవకాశం లేకపోలేదు. అయినా ప్రస్తుతానికి మాత్రం బీజేపీ ఎన్నికల విజయాలకు నితీశ్‌కుమార్ ఆవశ్యకత అమితంగా ఉన్నది. లాలూప్రసాద్ యాదవ్‌తో ఉన్న రాజకీయ అనుబంధాన్ని తెగతెంపులు చేసుకుని నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనత పార్టీతో నితీశ్ జతకట్టంలో ఆయన స్వార్థం కూడా ఉంది. నిరంతరాయంగా బీహార్ సిఎంగా నిలిచిపోవాలన్న ఆయన కాంక్షను కాదనలేం. రాజకీయ సౌలభ్యం కోసమే ఆయన మళ్లీ మోదీతో చేయి కలిపారు. అలాగని బీజేపీకి నితీశ్ కుమార్ పట్ల ప్రత్యేక ప్రేమ ఏమీ లేదు. 2013లో ప్రధానమంత్రి పదవికి అవసరమైన అర్హతలు నరేంద్ర మోదీకి లేనేలేవని తొట్టతొలుత నిరసన తెలిపిన నేత నితీశ్‌కుమార్. ఈ విషయాన్ని బీజేపీ మరచిపోయి ఉండదు. అయితే బిహార్‌లో ఎన్డీఏకు సమర్థంగా నేతృత్వం వహించగల నాయకుడు మరొకరు లేరన్న వాస్తవమూ బీజేపీకి బాగా తెలుసు. నితీశ్‌కు ప్రత్యామ్నాయంగా మరెవ్వరూ లేనందునే బీజేపీ ఆయనను ముఖ్యమంత్రిగా కొనసాగనిస్తోంది. వయసు మీదపడడంతో నితీశ్ కుమార్ కూడా తప్పిని పరిస్థితుల్లో మోదీయే సర్వం అయిన ఢిల్లీ దర్బార్‌కు విధేయుడుగా ఉంటూ వస్తున్నారు. అయితే మారుతున్న కలానుగుణంగా బిహార్ ఓటర్లలో అత్యధికులు సైతం మౌలిక మార్పులు కోరుకుంటున్నారు. మరి ప్రశాంత్ కిశోర్ నాయకత్వంలోని జన్ సురాజ్ పార్టీకి వారు ఓటు వేస్తారా అన్న చర్చ కూడా సాగుతోంది. తేజస్వి యాదవ్ కూడా గట్టి పోటీ ఇస్తున్నారు. ఇకపోతే బీహార్ ఓటర్ల సవర్ణ రచ్చ కూడా చర్చకు దారితీస్తోంది. ఎంఐఎం కూడా ముస్లిం డామినేట్ ఉన్న ప్రాంతాల్లో బరిలోకి దిగింది. ఈ క్రమంలో బీహార్ ఎన్నికలు ఎవరికి మొగ్గ చూపుతాయి, ప్రజలు ఆలోచన ఏ విధంగా ఉందన్నది కూడా అంతుచిక్కడం లేదు. ఇప్పటికే బిహార్ ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేయడంలో నితీశ్ రికార్డు సృష్టించారు. ఇప్పటికి మొత్తం తొమ్మిది సార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. అనేక పరిమితులు ఉన్నప్పటికీ బిహార్‌కు ఆయన నాయకత్వం తప్పనిసరి అని పలువురు, ముఖ్యంగా బీజేపీ భావిస్తోంది. ఐదు సంవత్సరాల క్రితం కొత్త తరం బిహారీ రాజకీయ నాయకుడు చిరాగ్ పాశ్వాన్‌ను ప్రోత్సహించడం ద్వారా నితీశ్ స్థాయిని తగ్గించేం దుకు బీజేపీ ప్రయత్నించింది. నితీశ్ ప్రాధాన్యాన్ని తగ్గించడం ద్వారా జనతాదళ్ (యునైటెడ్) పార్టీ ఓటర్లను తనవైపు తిప్పుకోవాలన్నది బీజేపీ ఎత్తుగడ. గత శాసనసభ ఎన్నికల్లో జనతాదళ్(యు) కేవలం 43 సీట్లు మాత్రమే కైవసం చేసుకోగా బీజేపీ 74 నియోజక వర్గాలలో జయపతాక నెగురవేసింది. అయినప్పటికీ నితీశ్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించేందుకు బీజేపీ సంకోచించింది. తమ సొంత అభ్యర్థిని ముఖ్యమంత్రిని చేసేందుకు సుముఖత చూప లేదు. నితీశ్ కుమార్ అపరచాణక్యుడు. బీజేపీ ఎత్తుగడలను అర్థం చేసుకు న్నారు. ఆ పార్టీతో పొత్తును కొనసాగించడం ప్రమాదకరమని భావించారు. మహారాష్ట్రలో శివసేనను నిలువు నా చీల్చివేసిన రీతిలో బిహార్‌లో తన పార్టీని బీజేపీ చీల్చకుండా ఉంటుందా అని నితీశ్ ఆలోచించారు. అందుకే బిజెపిని తన దగ్గరే పెట్టుకుని జాగ్రత్తగా ఉంటున్నారు.

# శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శించుకున్న

## : మాండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి దంపతులు

ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్ 10 :



పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా నందికొట్కూరు మండల సీనియర్ నాయకులు కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి , కుటుంబ సమేతంగా శ్రీశైలం లో కార్తీకమాసం సందర్భంగా దిపోత్సవం నిర్వహించి, శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది.

# లబ్ధిదారులఇంటికి వెళ్లి చెక్కులు పంపిణీ చేసిన :ఎమ్మెల్యే గిత్త జయసూర్య




ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్ 10 :

నందికొట్కూరు నియోజకవర్గం జూపాడుబంగ్లా మండల పరిధిలోని లబ్ధిదారులకు రూ. 3,90,367 /- విలువైన ముఖ్యమంత్రి సహాయనిది (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ ఎమ్మెల్యే గిత్త,జయ సూర్య, లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. మండ్లెం గ్రామానికి చెందిన ఎం నాగన్న కి 14, 848/- రూపాయలుజూపాడుబంగ్లా గ్రామానికి చెందిన మోతే శేఖర్ కి 12,000/- రూపాయలు మరియు అబ్దుల్ సత్తార్ కి 27,219/- రూపాయలు పోతులపాడు గ్రామానికి చెందిన శేషమ్మ కి 25, 655/- రూపాయలు తరిగోపుల గ్రామానికి చెందిన రిత్విన్ కి 3,10,645/- రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య గ్రామ నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూపాడుబంగ్లా మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, జంగాల పెద్దన్న, కడియం వెంకటేశ్వర్లు యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, రవికాంత్, గిరీశ్వర్ రెడ్డి, పిక్కిలి శ్రీనివాస్, మహేశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, దొరబాబు, ప్రసన్న రెడ్డి, పల్చని మహేశ్వర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు, పాల్గొన్నారు.

# కేరళలో కూలిన వాటర్ ట్యాంకర్

కొచ్చి కేరళ వాటర్ అథారిటీ ఫీడర్ ట్యాంక్ సోమవారం తెల్లవారుజామున ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో ఆయా ప్రాంతాల్లో పలు ఇళ్లలోకి నీరు చేరింది. నీటి తాకిడికి పలు ఇళ్లు కూలిపోయాయి. దీంతో అనేక ఇళ్లు వరదలో చిక్కుకున్నాయి. ఈ హఠాత్ పరిణామంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నీరు ఉద్ధృతంగా రావడంతో పలు ఇళ్ల పైభాగాలు కూలిపోయాయని.. అనేక వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయని అధికారులు పేర్కొన్నారు. కేరళలోని తమ్మనం అనే ప్రాంతంలో ఉన్న కేడబ్ల్యూఏ నీటి ట్యాంక్ కూలడంతో 1.38 కోట్ల లీటర్ల నీరు ఒక్కసారిగా జనావాసాలపై గుమ్మరించి నట్లు పడిపోయింది. తెల్లవారుజామున 2 గంటలకు కేడబ్ల్యూఏ ఫీడర్ పంప్ హౌస్‌లోని వాటర్ ట్యాంక్‌లో కొంత భాగం కూలిపోవడం తో ఈ సంఘటన జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న ఇళ్లల్లోకి భారీగా నీరు చేరడంతో అనేక ఎలక్ట్రిక్ పరికరాలు, ఫర్నిచర్ దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. సమీపంలోని ఆరోగ్య కేంద్రంలోకి నీరు చేరడంతో పెద్ద మొత్తంలో మందులు, వైద్య పరికరాలు పాడైనట్లు అధికారులు తెలిపారు. ఈ ట్యాంక్‌ను 50 ఏళ్ల క్రితం నిర్మించారని.. దీనినుంచి కొచ్చి, త్రిపునితుర ప్రాంతాలకు నీరు సరఫరా అవుతుందని ఎర్నాకుళం ఎమ్మెల్యే వినోద్ వెల్లడించారు. వరద వల్ల ప్రభావితమైన ప్రజలకు నష్టపరిహారం చెల్లించాలని కేడబ్ల్యూఏను కోరారు. కొచ్చి, ఇతర ప్రాంతాలకు నీటి సరఫరా కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు కేడబ్ల్యూఏ అధికారులు తెలిపారు.

ఉత్తేజిత దినపత్రిక



# మీ అబ్బాయికి ఈ పేరు పెడితే మహారాజే

మన దేశాన్ని ఎందరో మహారాజులు పాలించారు. భారతదేశం ఒకప్పుడు అనేక సామ్రాజ్యాల సమూహం. ఎంతో మంది రాజులు, చక్రవర్తులు దేశంలోని అనేక ప్రాంతాలను తమ రాజధానులుగా చేసుకొని పరిపాలన సాగించారు. మీరు కూడా చాలా మంది ధైర్యవంతులు, వీరులైన రాజుల కథలను వినే ఉంటారు. ఎంతోమంది రాజులు, యోధులు మన దేశం గర్వించేలా పాలన చేశారు. మీ అబ్బాయికి భారతదేశంలోని గొప్ప రాజుల పేరు పెట్టాలనుకుంటే.. మీరు సరైన చోటుకు వచ్చారు. భారతదేశం గర్వించదగ్గ పాలన చేసిన గొప్ప రాజుల పేర్లు మీ కోసమే. అశోక చక్రవర్తి గురించి ఎవరికి తెలియదు చెప్పండి? అశోకుడు భారతదేశ సంస్కృతి, వారసత్వాన్ని కాపాడారు. అశోకుడు బౌద్ధమత వ్యాప్తికి కృషిచేస్తూనే పరిపాలన పట్ల శ్రద్ధవహించాడు. మీ అబ్బాయికి గొప్ప పాలకుడైన అశోక పేరు పెట్టవచ్చు. దేవధర్మం అనే పేరు మీద దేవ్ అని పెట్టవచ్చు. దేవధర్మం మౌర్య సామ్రాజ్యం 7వ చక్రవర్తి. దేవధర్మం నీతిమంతుడు, న్యాయవంతుడు, శక్తివంతుడు, దయగలవాడు.







మీరు మీ అబ్బాయికి ముస్లిం పేరు కోసం చూస్తున్నట్లయితే, జహంగీర్ అనే పేరు బాగుంటుంది. ఈ రోజుల్లో ఇలాంటి పౌరాణిక పేర్లు బాగా నచ్చుతున్నాయి. జహంగీర్ 1605 నుంచి 1627 వరకు భారతదేశాన్ని పాలించాడు. జహంగీర్ అంటే ప్రపంచం మొత్తాన్ని పాలించేవాడు అనే అర్థం వస్తుంది. మీ అబ్బాయికి జై అనే పేరు చాలా బాగుంటుంది. క్రీ.శ.641 నుంచి 673 వరకు జయసింహ రాజు భారతదేశాన్ని పరిపాలించాడు. జై పేరు అంటే విజేత అని అర్థం వస్తుంది. మీ అబ్బాయి పేరు 'మా'తో మొదలవ్వాలంటే.. మాధవ్ అనే పేరు నప్పుతుంది. శ్రీకృష్ణుడిని మాధవ అని కూడా పిలుస్తారు. పీష్వా మాధవరావు క్రీ.శ.1774 నుంచి క్రీ.శ.1795 వరకు పరిపాలించాడు. మాధవ అంటే తేనె వంటి మధురమైనది. ఉత్తర భారతదేశంలో చివరి భాగంలో ఈ రాజు పేరు చాలా ప్రసిద్ధి గాంచింది. పృథ్వీరాజ్ చౌహాన్ ధైర్యానికి మారు పేరు. ఈయన సుమారు 1177లో సింహాసనాన్ని అధిష్టించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. పృథ్వీరాజ్ అనే పేరు మీ అబ్బాయికి చాలా బాగుంటుంది. మీ అబ్బాయికి మహారాజ్ విక్రమాదిత్య పేరు కూడా పెట్టొచ్చు. ఈ పేరును కుదించి విక్రమ్ పేరును ఎంచుకోవచ్చు. విక్రమాదిత్యుడు క్రీ.శ.655 నుంచి 680 వరకు పరిపాలించాడు. విక్రమ్ అనే పేరు శౌర్యానికి చిహ్నం అని అర్థం. హర్షవర్ధనుడు భరతమాత మేటి పుత్రులలో ఒకడైన భారతదేశ చక్రవర్తి. హర్షవర్ధనుడు మహా చక్రవర్తి, ధీర వీర సైన్యధిపతి, సహిత్య కాలాభిమాని, నాటక కర్త మహనీయ, గుణసంపన్నుడు, ఆకర్షనీయమైన వ్యక్తి. మీ అబ్బాయికి హర్షవర్ధన్ అనే పేరు చాలా బాగుంటుంది.

# బరువు తగ్గాలని రాత్రి పూట తింటున్నారా..



ఇడ్లీ, దోశ అనగానే చాలా మంది ఉదయాన్నే తింటారు. అయితే, రాత్రి హెవీగా తినకుండా కొంతమంది వీటిని తింటారు. ఇలా తినడం మంచిదేనా తెలుసుకోండి. సాధారణంగా, ఇడ్లీ, దోశలను పులియబెట్టిన పిండితో చేస్తారు. అయితే, పులియబెట్టిన ఫుడ్స్ జీర్ణశక్తికి మంచివే. మరి వీటిని రాత్రి తీసుకోవడం మంచిదేనా తెలుసుకోండి. దీని వల్ల నిజంగా బరువు తగ్గుతారా.. రాత్రుళ్ళు తింటే బరువు తగ్గుతారా.. ఏం జరుగుతుంది. ఎవరు వీటిని తీసుకోకూడదు. పూర్తి వివరాలు తెలుసుకోండి.




పులియబెట్టిన ఫుడ్స్ జీర్ణశక్తిని పెంచి పేగు ఆరోగ్యాన్ని, జీర్ణాశయంలో మంచి బ్యాక్టీరియా ఉత్పత్తిని పెంచుతాయి. వీటి వల్ల ఇమ్యూనిటీ కూడా పెరుగుతుంది. వీటిలో ఎక్కువగా పీచు పదార్థాలు ఉంటాయి. అయితే, ఉదయాన్నే తీసుకోవడం మంచిదే. కానీ, రాత్రి తీసుకోవడం అంత మంచిది కాదు. ఇండియాలోని ప్రముఖ డైటీషియన్లలో డాక్టర్ డింప్లెజుంగడా తన ఇన్‌స్టాగ్రామ్ పేజ్ వేదికగా వీడియోను పోస్ట్ చేశారు. అందులో రాత్రి ఈ పులియబెట్టిన ఫుడ్స్ తీసుకోవద్దని చెబుతున్నారు. ముఖ్యంగా కొంతమంది తీసుకోకపోవడమే మంచిది. సాధారణంగా గర్భిణీలు, పాలిచ్చేవారు కూడా రాత్రుళ్ళు పులియబెట్టిన ఆహారాన్ని తీసుకోకూడదు. గర్భధారణ సమయంలో కడుపు అసౌకర్యంగా ఉంటుంది. పెరుగు, పనీర్ వంటి వాటికి దూరంగా ఉండాలి. అదే విధంగా, పాలిచ్చే తల్లులు దూరంగా ఉండాలి. ఎందుకంటే, తల్లికి కడుపునొప్పికి వస్తే పిల్లలకి కూడా వస్తుంది. బీపి ఉన్నవారు.. సాధారణంగా పులియబెట్టిన ఆహారాల్లో ఎక్కువగా ఉప్పు ఉంటుంది. అలాంటప్పుడు రక్తపోటు ఉన్నవారు వీటిని తీసుకోకపోవడమే మంచిది. వీటిని తతీసుకోవడం వల్ల రక్తపోటు అందుబాటులో ఉంటుంది. ఇతర అనారోగ్య సమస్యల్ని తగ్గించవచ్చు. కొందరు తరచుగా ఫుడ్ అలర్జీలతో బాధపడతారు. అలాంటి వారు రాత్రి పూట వీటిని తీసుకోవకపమేవడమే మంచిది. అలాంటి వారు ఈ ఫుడ్స్ తీసుకుంటే అజీర్ణం, తలనొప్పి వంటి సమస్యలతో బాదపడతారు. కొంతమందికి జీర్ణ సమస్యలు ఉంటాయి. ముఖ్యంగా అసిడిటీ, కడుపు ఉబ్బరం ఉన్నవారు రాత్రుళ్ళు పులియబెట్టిన ఫుడ్స్‌కి దూరంగా ఉండాలి. దోశ, ఇడ్లీ, కడుపు నొప్పి, ఉబ్బరం వంటి సమస్యల్ని కలిగిస్తాయి. కాబట్టి, జీర్ణ సమస్యలు ఉన్నవారు దోశ, ఇడ్లీలను తీసుకోవకపోవడమే మంచిది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

# త్వరగా బరువు తగ్గుతారు

కలబందలో మేలైన ఔషధ మొక్క. సాధారణంగా కలబందను సౌందర్య ఉత్పత్తుల తయారీకి, కేశ సంరక్షణకు ఎక్కువగా వాడుతుంటాం. దీనిలో ఆరోగ్యానికి మేలు చేసే అనేక పోషకాలు సమృద్ధిగా ఉన్నాయి. కలబందలో విటమిన్ ఎ, సి, ఇ, బి1, బి2, బి3, బి6, బి12, ఫోలిక్ యాసిడ్, 18 రకాల అమైనో యాసిడ్స్, కాల్షియం, క్రోమియం, సెలెనియం, మెగ్నీషియం, జింక్, సోడియం, ఇనుము, పొటాసియం, కాపర్, మాంగనీస్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉన్నాయి. కలబంద బరువు తగ్గించడానికీ సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. కలబందలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని టాక్సిన్స్‌ని బయటకు పంపి, శరీరాన్ని శుభ్రపరుస్తాయి. శరీరంలో టాక్సిన్స్ తొలగితే.. జీర్ణవ్యవస్థ సక్రమంగా పని చేస్తుంది, పోషకాలను గ్రహిస్తుంది. ఈ ప్రక్రియ త్వరగా బరువు తగ్గడానికి తోడ్పడుతోంది. మీరు బరువు తగ్గాలనుకుంటే.. కలబందను ఎలా తీసుకోవాలో ఈ స్టోరీలో చూసేయండి.


నిమ్మతో ఇలా తీసుకోండి.. రెండు చెంచాల కలబందని ఒక గ్లాసు నీళ్లలో, మూడుచెంచాల నిమ్మరసంతో కలిపి రోజూ ఉదయం పరగడుపున తీసుకోవాలి. ఇది తాగాక గంట వరకూ ఇంకేమీ తీసుకోకూడదు. అలా చేస్తే శరీరంలో ఉన్న మలినాలు తొలగిపోతాయి. పేగుల్లో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారు ఇది తాగితే త్వరితగతిన ఉపశమనం పొందవచ్చు. రోజూ ఒక గ్లాసు నీటిలో రెండు చెంచాల కలబంద రసాన్ని మాత్రమే తీసుకోవాలి. ఎక్కువగా తీసుకుంటే దుష్ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

అల్లం, కలబంద కలిపి తీసుకుంటే.. సులభంగా బరువు తగ్గవచ్చని నిపుణులు చెబుతున్నారు. మీరు వెయిట్ లాస్ అవ్వాలనుకుంటే.. కలబంద గుజ్జుని అల్లంతో కలిపి రోజూ ఒక గ్లాసు మధ్యాహ్నం పూట తీసుకోండి. అల్లంలోని యాంటీ బ్యాక్టీరియా గుణాలు ఒత్తిడిని అదుపుచేస్తాయి. జీర్ణవ్యవస్థను మెరుగుపరిచి శరీరంలో తేమ నిల్వ ఉండేలా చేస్తాయి. ఈ గుణాలన్నీ కలబందతో కలిసినప్పుడు శరీరంలోని కొవ్వును సులభంగా కరిగిస్తాయి.





కమలా, స్ట్రాబెర్రీతో.. స్ట్రాబెర్రీలో యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలోని మలినాలను తొలగిస్తాయి. కమలాలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇదీ శరీరంలో కొవ్వు త్వరగా కరిగేలా సహాయపడుతుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే.. కమలా రసంతో, కలబంద గుజ్జు, స్ట్రాబెర్రీ కలిపి తీసుకోండి. ఈ జ్యూస్ షుగర్ పేషెంట్స్ కూడా తీసుకోవచ్చు.



# మొటిమల సమస్యకు చెక్



పెసర పప్పు మన ఆరోగ్యంగా ఉండటానికి ఎంతో సహాయపడుతుంది. ఆయుర్వేదంలో పెసర పప్పును.. 'క్వీన్ ఆఫ్ పల్సెస్ అని అంటారు. పెసర పప్పులో ప్రోటీన్, పొటాషియం, ఐరన్, విటమిన్-బి6, నియాసిన్, ఫోలేట్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దీనిలో ఫ్లేవనాయిడ్‌లు, ఫినోలిక్ యాసిడ్స్, ఆర్గానిక్ యాసిడ్స్, అమైనో యాసిడ్స్, కార్బోహైడ్రేట్స్, లిపిడ్స్ వంటి పోషకాలు ఉన్నాయి. దీన్ని తరచు మన ఆహారంలో తీసుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. పెసర్ పప్పుతో.. ఆరోగ్య ప్రయోజనాలే కాదు.. సౌందర్యాన్ని రెంట్టింపు చేసే గుణాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. పెసర పప్పులో పప్పులో యాంటీఆక్సిడెంట్, యాంటీమైక్రోబయల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు చర్మసమస్యలను దూరం చేస్తాయి, మన అందాన్ని రక్షిస్తాయి. మీ బ్యూటీ కేర్‌లో పెసరపప్పు ఎలా యాడ్ చేసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం. ప్రకాశవంతమైన చర్మం పొందడానికి.. పొట్టు ఉన్న పెసర పప్పుని నాలుగు టీస్పూన్లు తీసుకుని రెండు గంటలు నానబెట్టి పేస్టు చేయాలి. ఈ పేస్టులో టీస్పూను ఆరెంజ్ పీల్ పొడి, టీస్పూను గంధం పొడి వేసి మిక్స్ చేయాలి. ఈ పేస్టుని ముఖానికి పూతలా వేసి పదినిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత కొద్దిగా నీటితో తడిచేసి మర్దన చేసి కడిగేయాలి. వారానికి మూడు సార్లు ఈ ప్యాక్ వేసుకుంటే ముఖం కాంతిమంతంగా, ప్రకాశవంతంగా మెరుస్తుంది.

డ్రై స్కిన్ ఉంటే.. మీరు డ్రై స్కిన్ కారణంగా బాధపడుతుంటే.. పెసరపప్పు ప్యాక్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. ఈ ప్యాక్ రెడీ చేసుకోవడానికి.. రాత్రంతా పెసరపప్పును పచ్చిపాలలో నానబెట్టండి. మరుసటి రోజు ఉదయం, నానబెట్టిన పప్పును గ్రైండ్ చేసి పేస్ట్ లా చేసి.. మీ ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకోండి. దీన్ని 15 నిమిషాలపాటు ఆరనిచ్చి.. చల్లటి నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. ముఖం మృదువుగా మారుతుంది.

మొటిమలకు చెక్ పెట్టండి.. పెసరపప్పు.. చర్మంలోని రంధ్రాలలోని మురికి, నూనె తొలగిస్తుంది. మీరు మొటిమలు, బ్రేక్ అవుట్స్ సమస్యతో ఇబ్బంది పడుతుంటే.. ఈ ప్యాక్ కచ్చితంగా వేసుకోండి. మీరు చేయాల్సిందల్లా పెసరపప్పును రాత్రంతా నీళ్లలో నానబెట్టండి. మరుసటి ఉదయం పేస్ట్ చేసుకోండి. ఈ పేస్ట్‌లో కొద్దిగా నెయ్యి వేసి మిక్స్ చేయండి. ఈ పేస్ట్‌తో ముఖాన్ని సున్నితంగా మసాజ్ చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. మంచి రిజల్ట్స్ ఉంటాయి. ఫేషియల్ హెయిర్ తొలగుతుంది.. ఫేషియల్ హెయిర్ తొలగించడానికి.. ఈ పెసరపప్పు ప్యాక్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. మీరు ఫేషియల్ హెయిర్ తొలగించుకోవడానికి.. రాత్రంతా పెసరపప్పును నీళ్లలో నానబెట్టండి. మరుసటి రోజు ఉదయం దీన్ని పేస్ట్‌లా రుబ్బుకోండి. దీనిలో నారింజ తొక్కల పొడితో పాటు కొంచెం గంధపు పొడి వేసి మిక్స్ చేసుకోండి. దీనిలో కొంచెం పాలు కూడా వేసుకోవచ్చు. ఈ మిశ్రమంతో ముఖాన్ని మసాజ్ చేసుకోండి. వారానికి రెండు మూడు సార్లు ఇలా చేస్తే.. ఫేషియల్ హెయిర్ తొలగుతుంది. టాన్ తొలగించండిలా.. సన్‌టాన్.. ఎక్కువగా ఇబ్బంది పెట్టే సౌందర్య సమస్యల్లో ఇదీ ఒక్కటీ. పెసరపప్పును రాత్రంతా నానబెట్టి, ఆపై పేస్ట్ లా రుబ్బుకోవాలి. పేస్ట్‌లో కొద్దిగా పెరుగు వేసి మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని టాన్ ఉన్న ప్రదేశాల్లో రాయండి. దీన్ని 15 నిమిషాల పాటు ఆరనిచ్చి చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోండి.

# జీర్ణ సమస్యలు దూరం అవుతాయి..!



క్రానిక్ ఇన్‌డైజషన్.. దీన్నే ఫంక్షనల్ డైస్పెప్సియా అని కూడా పిలుస్తారు. క్రానిక్ ఇన్‌డైజషన్ కారణంగా పొత్తికడుపు ఎగువభాగంలో నిరంతరం నొప్పి, అసౌకర్యంతో కూడిన జీర్ణ రుగ్మత వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీర్ఘకాలిక అజీర్తి వల్ల.. ఉబ్బరం, వికారం, కొంచెం తిన్నా కడుపు నిండిన భావన వంటి లక్షణాలూ ఉంటాయి. క్రానిక్ ఇన్‌డైజషన్ రావడానికి అనేక కారణాలు ఉంటాయి.. ఇది మల్టీఫ్యాక్టోరియల్ అని అంటారు. హెలికోబాక్టర్ పైలోరీ ఇన్ఫెక్షన్, అసాధారణ కడుపు చలనశీలత, కడుపులో యాసిడ్స్ ఎక్కువగా విడదల కావడం వంటి కారణాల వల్ల క్రానిక్ ఇన్‌డైజషన్ ఎదురయ్యే అవకాశం ఉంది. కొన్ని మూలికలు జీర్ణ సమస్యలకు చెక్ పెట్టడానికి, కడుపు సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడతాయని నిపుణులు చెబుతున్నా రు. ఈ మూలికలు కడపు ఉబ్బరం, వికారం వంటి లక్షణాలను తగ్గించడానికి సహాయపడతాయి. ఇవి క్రానిక్ ఇన్‌డైజషన్ రావడానికి అంతర్లీన కారణాలను పరిష్కరించకపోవచ్చు, కానీ దీని లక్షణాల నుంచి ఉపశమనం ఇస్తాయి. మీరు క్రానిక్ ఇన్‌డైజషన్‌తో బాధపడుతుంటే.. మీకు ఉపశమనం ఇవ్వడానికి పుదీనా ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. పుదీనా జీర్ణవాహిక కండరాలను సడలిస్తుంది, అజీర్తిని తగ్గిస్తుంది. పూదీనాను మీ వంటల్లో చేర్చుకోవచ్చు. దీన్ని హెర్బల్ టీ గా చేసుకుని తీసుకోవచ్చు. ఈ టిప్స్ ఫాలో అయితే.. టెన్షన్ తలనొప్పి మాయం..! అల్లం.. అల్లంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇది వికారం తగ్గిస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. వంటలో తాజా అల్లం ఉపయోగించండి లేదా అల్లం టీ తయారు చేసుకుని తాగండి. చామంతి టీ.. విశ్రాంతిని ప్రోత్సహిస్తుంది. ఈ టీ తరచూ తాగితే.. అజీర్ణం, కడుపులో అసౌకర్యాన్ని దూరం చేస్తుంది. సోంపు.. సోంపు చాలా రుచిగా ఉండటమే కాదు ఔషధ గుణాలను కలిగి ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. 100 గ్రాముల సోంపులో 40 గ్రా. పీచు ఉంటుంది. ఇది ఆహారం అరుగుదలకు తోడ్పడుతుంది. జీర్ణ సంబంధ సమస్యలతో బాధపడేవారు ఆహారం తీసుకున్న తర్వాత దీన్ని తింటే ఉపశమనం లభిస్తుంది.

# న్యూఇయర్‌కు ముందు ఇన్ఫోసిస్ కీలక ప్రకటన..




ఈ ఏడాది చాలా వరకు ఐటీ కంపెనీలు తీవ్ర ఒడుదొడుకుల్ని ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఇలా చాలా కంపెనీల్లో ఉద్యోగుల సంఖ్య తగ్గింది. ఉద్యోగులకు వేతనాల పెంపు కూడా వాయిదా వేశాయి. అయితే ఇప్పుడు దేశంలోని రెండో అతిపెద్ద ఐటీ సంస్థ ఇన్ఫీ.. కీలక ప్రకటన చేసింది. ఉద్యోగుల్లో చాలా మంది లెటర్స్ పంపించింది. కొత్త సంవత్సరానికి ముందు ప్రముఖ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ కీలక ప్రకటన చేసింది. ఉద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పింది. చాలా ఐటీ కంపెనీలు జీతాల పెంపును ఏప్రిల్– జూన్ త్రైమాసికంలో చేపట్టాల్సి ఉండగా వాయిదా వేసిన సంగతి తెలిసిందే. దేశీయ అగ్రగామి ఐటీ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ మాత్రమే ఉద్యోగులకు వేతనాల పెంపు అమలు చేసింది. మిగతా సంస్థలు ఇన్ఫోసిస్, టెక్నాలజీస్, విప్రో, టెక్ మహీంద్రా ఇలా ఏవీ ఉద్యోగులకు జీతాలు పెంచలేదు. ఇదే సమయంలో కొన్నేమో పూర్తిగా ఈ ఆర్థిక త్రైమాసికానికి నిలిపివేశాయి. ఇంకొన్ని నవంబర్, డిసెంబర్‌లో ఇస్తామని ప్రకటించాయి.

ఇదే క్రమంలో జీతాల పెంపుపై 5 నెలలుగా వాయిదా వేస్తూ వచ్చిన ఇన్ఫోసిస్ సంస్థ ఇప్పుడు జీతాల పెంపుపై ఎట్టకేలకు స్పష్టత ఇచ్చింది. వేతనాల పెంపు చేపడుతున్నట్లు ప్రకటించింది. పెరిగిన జీతాలు నవంబర్ 1 నుంచే అమలవుతాయని వెల్లడించింది. ఇప్పటికే చాలా మంది ఉద్యోగులకు సదరు శాలరీ రివిజన్ లెటర్స్ అందించింది.

అయితే వేతనాల పెంపు ఉద్యోగులు అందరికీ వర్తించదని స్పష్టం చేసింది ఇన్ఫీ. 2021 అక్టోబర్ తర్వాత జూనియర్ స్థాయిలో సంస్థలో చేరిన ఉద్యోగులకు, ఇంకా 2021 అక్టోబర్ తర్వాత చేరిన మేనేజర్ స్థాయి సిబ్బందికి వేతనాల పెంపు లిస్ట్‌లో చోటు దక్కలేదు. దీనిపై ఇంకా స్పష్టత రాలేదు. ఇప్పటిదాకా 60 శాతం మంది ఉద్యోగులకు వేతనాలు పెరిగే అవకాశం ఉండగా.. ఈ పెంపు సుమారు 7 శాతం నుంచి 10 శాతం మధ్యలో ఉంటుందని సమాచారం.

సాధారణంగా ఐటీ కంపెనీలు జూన్‌తో ముగిసిన త్రైమాసికంలోనే వేతనాల పెంపు అమలు చేయాల్సి ఉంటుంది. ఏప్రిల్ 1 నుంచే పెరిగిన వేతనాలు అమల్లోకి రావాలి. టీసీఎస్ మినహా అన్ని కంపెనీలు ఈ ఆర్థిక సంవత్సరం వాయిదా వేయడం గమనార్హం. విప్రోలో.. ఎక్కువ జీతాలు తీసుకుంటున్న వారికి కాకుండా.. పనితీరు బాగుండి.. తక్కువ జీతం తీసుకుంటున్న వారికి వేతనాల పెంపు ఉంటుందని రిపోర్టులు హైలైట్ చేశాయి.

రెండు సార్లు జీతాల పెంపును వాయిదా వేసిన టెక్నాలజీస్ ఈ ఆర్థిక సంవత్సరంలో సీనియర్ ఉద్యోగులకు వేతనాల పెంపు నిలిపివేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. అమెరికా ఐటీ దిగ్గజం అసెంచర్ కూడా ఈ సంవత్సరం.. భారత్, శ్రీలంకల్లోని తమ ఉద్యోగులు అందరికీ వేతనాల పెంపు ఉండదని.. కీలక విభాగాల్లోని ఉద్యోగులకు మాత్రమే ఉంటుందని స్పష్టం చేసింది.

# విస్తరిస్తున్న వ్యాపార సామ్రాజ్యం!

దిగ్గజ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ తన వ్యాపార సామ్రాజ్యాన్ని క్రమంగా విస్తరించుకుంటున్నారు. ఇప్పటికే దాదాపు అన్ని రంగాల్లో తన సత్తా చాటుతున్న అదానీ కొంత కాలంగా మీడియా వ్యాపారాలపైనా దృష్టి సారిస్తున్నారు. ఇప్పుడు ప్రముఖ న్యూస్ ఏజెన్సీలో సగానికిపైగా వాటా కొనుగోలు చేయడం విశేషం. అయితే ఈ డీల్ ఎంత మొత్తానికి జరిగిందో స్పష్టత లేదు. ఆసియాలో రెండో అత్యంత కుబేరుడు, అదానీ గ్రూప్ ఛైర్మన్ ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ.. తన మీడియా వ్యాపారాన్ని మరింత విస్తరిస్తున్నారు. ఇప్పుడు న్యూస్ ఏజెన్సీ ఐఏఎన్ఎస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో వాటాల్ని కొనుగోలు చేశారు. ఈ డీల్ విలువ ఎంత మొత్తం అనేది స్పష్టత లేదు. అదానీ గ్రూప్‌కు చెందిన మీడియా నెట్‌వర్క్స్ లిమిటెడ్ ద్వారా 50.50 శాతం వాటా కొనుగోలు చేసినట్లు అదానీ గ్రూప్.. ఈ మేరకు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. గత సంవత్సరం మార్చిలో బిజినెస్, ఫైనాన్షియల్ న్యూస్ అందించే



క్వింటిలియన్ బిజినెస్ మీడియా కొనుగోలుతో మీడియా రంగంలోకి అడుగుపెట్టిన గౌతమ్ అదానీ.. అదే సంవత్సరం డిసెంబర్‌లో 65 శాతం వాటా దక్కించుకున్నారు. ఇప్పుడు ఐఏఎన్ ఎస్ న్యూస్ ఏజెన్సీలో కూడా మెజార్టీ వాటా కొనుగోలు చేయడం విశేషం. 2022–23 ఆర్థిక సంవత్సరంలో ఆదాయం రూ. 11.86 కోట్లు. దీంతో లాభాల్లోని సంస్థనే అదానీ కొనుగోలు చేసినట్లయింది. ఏకంగా 50 శాతానికిపైగా వాటా కొనడం విశేషం. తాజా కొనుగోలుతో ఐఏఎన్ఎస్ కార్యకలాపాలు సహా మేనేజ్‌మెంట్ వ్యవహారాల్ని ఇక మీదట చూస్తుంది. ఇంకా.. ఐఏఎన్ఎస్‌తో డైరెక్టర్లను నియమించే హక్కులు కూడా దఖలు పడినట్లు సదరు కంపెనీ పేర్కొంది. విస్తరిస్తున్న అదానీ సామ్రాజ్యం.. గౌతమ్ అదానీ 1988 సంవత్సరంలో ఒక సాధారణ సరకుల వ్యాపారిగా జీవితం ప్రారంభించారు. తర్వాత 13 ఓడరేవుల్ని, 8 విమానాశ్రయాల్ని తమ అధీనంలోకి తీసుకొని.. భారత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలోని అతిపెద్ద ప్రైవేట్ వ్యాపారవేత్తలా నిలిచారు. ఇంకా ఆయన కోల్, డేటా సెంటర్స్, ఎనర్జీ డిస్ట్రిబ్యూషన్ సహా రాగి ఉత్పత్తి, సిమెంట్ రంగాల్లోకి కూడా తమ బిజినెస్‌ను విస్తరించారు. ఇంతేకాదు త్వరలో ప్రైవేట్ నెట్‌వర్క్ ను ఏర్పాటు చేసేందుకు 5టెలికాం స్పెక్ట్రమ్‌ను కూడా కొనుగోలు చేశారు. ఈ విధంగా అదానీ అంచెలంచెలుగా తన వ్యాపార సామ్రాజ్యం విస్తరి స్తూనే ఉన్నారు. అదానీ ప్రస్తుతం ప్రపంచ కుబేరుల జాబితాలో టాప్–20లో ఉన్నారు. ఆసియాలో ముకేశ్ అంబానీ తర్వాత రెండో స్థానంలో నిలి చారు. ఇటీవల అదానీ స్టాక్స్ పుంజుకుంటున్న తరుణంలో ఈయన నంబర్‌వన్‌కు చేరుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

# ఐఫోన్ యూజర్లకు కేంద్రం అలర్ట్..

మొన్నటికి మొన్న శాంసంగ్ యూజర్లకు కేంద్రం అలర్ట్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు దిగ్గజ మొబైల్ బ్రాండ్.. యాపిల్ వినియోగదారులు కూడా తమ ఫోన్లు అప్‌డేట్ చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ సెర్ట్–ఇన్ హెచ్చరించింది. యాపిల్ ఉత్పత్తుల్లో సెక్యూరిటీ లోపాలు ఉన్నట్లు తెలిపింది.

అయితే మీకో హెచ్చరిక. కేంద్రం ఇప్పుడు ఐఫోన్ వినియోగదారులు సహా యాపిల్ ఉత్పత్తులు అన్నింటికీ కేంద్ర ప్రభుత్వం తాజాగా హై–రిస్క్ అలర్ట్ ఇచ్చింది. కొద్దిరోజుల కిందట శాంసంగ్ స్మార్ట్‌ఫోన్ వినియోగదారులకు కేంద్రం అలర్ట్ జారీ చేసింది. యాపిల్ సంస్థకు చెందిన చాలా ఉత్పత్తుల్లో సెక్యూరిటీ లోపాలు ఉన్నట్లు గుర్తించామని కేంద్రప్రభుత్వానికి చెందిన సైబర్ సెక్యూరిటీ సంస్థ (కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ ఆఫ్ ఇండియా) వెల్లడించింది. దీనితో యూజర్ల వ్యక్తిగత డేటాను హ్యాకర్లు దొంగలించే ప్రమాదం ఉన్నట్లు హెచ్చరించింది. యూజర్స్ వెంటనే.. తమ ఉత్పత్తుల్ని లేటెస్ట్ సెక్యూరిటీ అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది.

ఐఫోన్, మ్యాక్ బుక్, యాపిల్ వాచ్, యాపిల్ టీవీ ఆపరేటింగ్ సిస్టమ్‌లతో పాటు సఫారీ బ్రౌజర్లలో ఈ భద్రతా పరమైన లోపాల్ని గుర్తించినట్లు సెర్ట్–ఇన్ తన అడ్వైజరీలో వెల్లడించింది. 'యాపిల్ ఉత్పత్తుల్లో పలు సెక్యూరిటీ లోపాలు బయటపడ్డాయి. దీని వల్ల హ్యాకర్స్.. యాపిల్ ఉత్పత్తుల్లోని భద్రతా పరిమితుల్ని అధిగమించి యూజర్ల వ్యక్తిగత సమాచారం తస్కరించే ప్రమాదముంది.' అని తెలిపింది. ఈ లోపాల్ని హ్యాకర్స్ గుర్తించి చొరబడితే వాళ్లు సెక్యూరిటీ పరిమితుల్ని బైపాస్ చేయగలరని.. ఏకపక్షంగా కోడ్‌ను ఎగ్జిక్యూట్ చేసి సున్నితమైన సమాచారం దొంగలించగలరని సెర్ట్ ఇన్ పేర్కొంది.



ఐప్యాడ్ 17.2 కంటే ముందు వర్షన్లు, ఐఓఎస్, ఐప్యాడ్ ఓఎస్ 16.7.3 కంటే ముందు వెర్షన్లు, మ్యాక్ సానోమా 14.2, వెంట్యురా 13.6.3, మానిటరీ 12.7.2, యాపిల్ టీవీ 17.2, యాపిల్ వాచ్ 10.2, సఫారీ 17.2 కంటే ముందు వెర్షన్లలో ఈ లోపాల్ని గుర్తించినట్లు సెర్ట్–ఇన్ వెల్లడించింది. కాగా.. యాపిల్ ఉత్పత్తులకు కేంద్రం గతంలో కూడా పలుమార్లు ఇలాంటి అలర్ట్స్ జారీ చేసింది. ఇక 2 రోజుల కిందట శాంసంగ్ స్మార్ట్‌ఫోన్ యూజర్లకు కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఆండ్రాయిడ్ 11,12,13,14తో పనిచేసే శాంసంగ్ ఫోన్లలో భద్రతా పర లోపం ఉందని.. దీనివల్ల వ్యక్తులకు తెలియకుండానే వ్యక్తిగత డేటాను హ్యాకర్స్ దొంగిలించే ప్రమాదం ఉందని పేర్కొంది. అందుకే యూజర్లు ఫోన్ సెట్టింగ్సుల్లోని ఎబౌట్ డివైజ్‌లోకి వెళ్లి లేటెస్ట్ సాఫ్ట్‌వేర్ అప్డేట్ చేసుకోవాలని యూజర్లకు సెర్ట్– ఇన్ సూచించింది.

# ఇక వెయిటింగ్ లిస్టే ఉండదు..

భారతీయ రైల్వే సరికొత్త ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ప్రయాణికుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని.. వారికి తగినట్లుగా రైళ్లను అందుబాటులో ఉంచేందుకు సిద్ధమైంది. దీంతో ఇకపై రైల్వే టికెట్ బుక్ చేసిన సమయంలో వెయిటింగ్ లిస్టే లేకుండా చూసేందుకు యోచిస్తోంది. దీంట్లో భాగంగా ఇండియన్ రైల్వేస్ రానున్న 15 సంవత్సరాలలో ఏకంగా రూ. లక్ష కోట్ల విలువైన రైళ్లు కొనుగోలు చేయనుంది. వెయిటింగ్ లిస్టే లేకుండా చేసేందుకు ఇండియన్ రైల్వేస్.. సరికొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దీని కోసం రానున్న 15 సంవత్సరాల్లో సుమారు రూ. లక్ష కోట్లు విలువచేసే కొత్త రైళ్లు కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఈ విషయాన్ని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఒక జాతీయ వార్తా సంస్థకు తెలిపారు. ప్రస్తుతం ఉన్నటువంటి పాత రైళ్ల స్థానంలోనే సుమారు 7 నుంచి 8 వేల కొత్త రైళ్లు కొనుగోలు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. రానున్న నాలుగైదు సంవత్సరాలలోనే వీటి కోసం టెండర్లు ఆహ్వానించనున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికుల రద్దీకి తగ్గినట్లుగానే ట్రైన్లను అందుబాటులో ఉంచాలని భావిస్తోంది రైల్వే శాఖ. దీంట్లో భాగంగా ట్రైన్ల సంఖ్యను పెంచనుంది. దీనితో పాటు ట్రాక్స్, భద్రతాపరమైన టెక్నాలజీని కూడా మెరుగుపరచనుంది. ప్రస్తుతం రైల్వే శాఖ రోజుకు 10,754 ట్రిప్స్ నిర్వహిస్తోంది. వెయిటింగ్ లిస్ట్ తగ్గించేందుకే అదనంగా మరొక 3 వేల ట్రిప్స్ పెంచాలని ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. కొవిడ్–19 ముందటి పరిస్థితితో పోలిస్తే... రైల్వే 568 ట్రిప్పుల్ని అదనంగా నిర్వహిస్తుండటం విశేషం. దీనివల్ల ఏటా 700 కోట్లమంది ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుతున్నారని చెప్పొచ్చు. 2030 కల్లా ఈ సంఖ్య 2030 కల్లా 1000 కోట్లకు చేరుతుందని అంచనా వేస్తుంది రైల్వే శాఖ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రైల్వేకు రూ. 2.4 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించగా దీంట్లో 70 శాతం వరకు నిధుల్ని వినియోగించినట్లు తెలిపారు అశ్వినీ వైష్ణవ్. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేసరికి దేశవ్యాప్తంగా 5 నుంచి 6వేల కిలోమీటర్ల మేర కొత్త ట్రాక్స్ నిర్మాణం పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. 2022–23లో రోజుకు 14కిలోమీటర్ల మేర ట్రాక్స్ నిర్మించగా.. ఈ సంవత్సరం సగటున రోజుకు 16 కిలోమీటర్ల మేర కొత్త ట్రాకుల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు.

# పర్యాటకులకు మాస్క్‌లు తప్పనిసరి..



.ప్రపంచానికి ప్రాణ భయాన్ని చూపించిన కరోనా వైరస్ మరోసారి విజృంభించే పరిస్థితులు కనిపిస్తున్నాయి. పూర్తిగా తగ్గిపోయిందని భావిస్తున్న కొవిడ్ మహమ్మారి మరోసారి బుసలు కొడుతోంది. క్రిస్మస్ పండుగ, ఆ తర్వాత న్యూ ఇయర్ వేడుకలు జరగనున్న నేపథ్యంలో.. కరోనా కేసుల్లో పెరుగుదల కనిపించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మళ్లీ కరోనా మహమ్మారి తన విశ్వ రూపం చూపిస్తుందా అని ప్రపంచ దేశాలు తీవ్ర ఆందోళన చెందుతున్నాయి. 2019 లో వెలుగు చూసిన కొవిడ్ మహమ్మారి మానవాళిని మొత్తం 2 ఏళ్ల పాటు వణికించింది. కరోనా వైరస్ సోకి జనం పిట్టల్లా రాలిపోవడం, శ్వాస కోస సమస్యలతో బాధపడుతుండటం వంటి భయానక దృశ్యాలు ఇప్పటికీ కళ్ల ముందు కనిపిస్తూనే ఉన్నాయి. ప్రస్తుతం కొవిడ్ పూర్తిగా అంతం అయిందని సంతోషించేలోపే మరోసారి ప్రపంచంపై పడగ విప్పేందుకు సిద్ధం అవుతోంది. ఈ క్రమంలోనే కొత్త కేసులు పెరుగుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలోనే సింగపూర్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. న్యూ ఇయర్ రానున్న నేపథ్యంలో ఆ దేశంలోకి వచ్చే ప్రయాణికులు తప్పనిసరిగా మాస్క్‌లు ధరించాలని ఆదేశాలు జారీ చేసింది. వీటితోపాటు ఎయిర్‌పోర్టుల్లో థర్మల్ స్కానర్లు కూడా ఏర్పాటు చేసింది.

మాస్క్‌లను తప్పనిసరి చేస్తూ సింగపూర్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విదేశాల నుంచి ఎయిర్‌పోర్టులకు వచ్చే ప్రయాణికులు ఖచ్చితంగా మాస్క్‌ను ధరించాలనే మళ్లీ నిబంధనను అమల్లోకి తీసుకొచ్చింది. దీంతోపాటు ప్రయాణికుల శరీర ఉష్ణోగ్రత కొలిచేందుకు థర్మల్ స్కానర్‌లను కూడా మళ్లీ ఏర్పాటు చేసింది. కరోనా వైరస్‌కు సంబంధించిన కొత్త వేరియంట్ల కారణంగా ప్రజలకు శ్వాస సంబంధిత వ్యాధులు శరవేగంగా వ్యాప్తి చెందుతుండటంతో సింగపూర్ ప్రభుత్వం మళ్లీ ఈ నిబంధనలను తీసుకువచ్చింది. ఫ్లూ, న్యుమోనియా, ఇతర శ్వాస సంబంధిత వ్యాధులను నియంత్రించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు సింగపూర్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రజల్లో రోగ నిరోధక శక్తి తగ్గడంతో పాటు క్రిస్మస్, న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా ఎక్కువ మంది ప్రయాణాలు చేస్తూ.. చాలామందిని కలుస్తుంటారని.. దీని వల్ల వైరస్ వ్యాప్తి ఎక్కువయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. అందుకే ముందు జాగ్రత్త చర్యలుగా ఈ కొవిడ్ నిబంధనలను అమలు చేస్తున్నట్లు చెప్పింది. అయితే సింగపూర్ కంటే ముందే ఇండోనేసియా ఇలాంటి ముందు జాగ్రత్త చర్యలను మొదలు పెట్టింది. కొవిడ్ కేసులు పెరుగుతున్న దేశాలకు వెళ్లొద్దని ఇండోనేసియా పౌరులకు ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచనలు చేసింది. రెండు డోసుల వ్యాక్సినేషన్ పూర్తి చేసుకోవాలని.. మాస్క్‌లు ధరించి.. ఇతర కొవిడ్ నిబంధనలు తప్పనిసరి పాటించాలని కోరింది. దక్షిణాసియాలోని వివిధ దేశాల్లో మళ్లీ కొవిడ్ నిబంధనలు, ఆంక్షలు తీసుకువస్తుండటంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కరోనా వైరస్ నియంత్రణకు ప్రభుత్వం కఠినమైన నిబంధనలను పునరుద్ధరించాలని చూస్తోందని.. సింగపూర్ డిప్యూటీ ప్రధాని లారెన్స్ వాంగ్ ఇటీవల తన ఫేస్‌బుక్ ఖాతాలో పేర్కొనడంతో సింగపూర్‌వాసుల్లో తీవ్ర భయాందోళనలు ప్రారంభమయ్యాయి.

# ఆగంతకుడు బెదిరింపులు

పారిశ్రామికవేత్త రతన్ టాటా ప్రాణాలకు ముప్పు ఉందని, గతంలో సైరస్ మిస్త్రీకి రోడ్డు ప్రమాదం జరిగినట్టే ఆయనకు కూడా జరుగుతుందని ఓ వ్యక్తి ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడిన విషయంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనతో పోలీసులు అప్రమత్తమయ్యారు. భద్రతను పెంచి, ఆ ఫోన్ కాల్ కోసం దర్యాప్తు చేపట్టడంతో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఐదు రోజుల కిందట ఇంటి నుంచి తప్పిపోయిన పుణే యువకుడే ఈ ఫోన్ చ్టేసినట్టు తేలింది. పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటాకు బెదిరింపులు రావడం కలకలం రేపింది. ఇటీవల ముంబయి పోలీసు కంట్రోల్ రూమ్‌కు గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి.. రతన్ టాటా ప్రాణాలకు ముప్పు ఉందని హెచ్చరించినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఆయనకు భద్రతను పెంచాలని.. లేదంటే సైరస్ మిస్త్రీకి పట్టిన గతే పడుతుందని బెదిరించినట్లు పేర్కొన్నాయి. బుధవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు రతన్ టాటాకు భద్రతను పెంచి, కొన్నిచోట్ల తనిఖీలు కూడా చేపట్టినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

అదే సమయంలో కంట్రోల్ రూమ్‌కి ఫోన్ చేసిన వ్యక్తి గురించి ఆరా తీశారు. కర్ణాటక నుంచి ఆ ఫోన్ కాల్ వచ్చినట్లు గుర్తించారు. అక్కడకు చేరుకుని నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని పుణెకు చెందిన ఎంబీఏ గ్రాడ్యుయేట్‌గా గుర్తించామని పోలీసులు వెల్లడించారు. అతడు, కొద్ది రోజుల క్రితమే ఇంటి నుంచి వెళ్లిపోయిన అతడు. కర్ణాటకలో ఉన్నట్టు తేలింది. అక్కడ నుంచి ముంబయి పోలీసులకు ఫోన్ చేసినట్లు దర్యాప్తులో వెల్లడయ్యింది. యువకుడు మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించాయి. అతడ్ని పుణే పోలీసులకు అప్పగించారు. ఐదు రోజుల కిందటే అతడు ఇంటి నుంచి వెళ్లిపోయినట్టు కుటుంబసభ్యులు తెలిపారు. టాటా సన్స్ మాజీ ఛైర్మన్ సైరస్ మిస్త్రీ గతేడాది సెప్టెంబరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. అహ్మదాబాద్ నుంచి ముంబయికి రోడ్డు మార్గంలో వెళుండగా ఆయన వాహనం డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో మిస్త్రీతో పాటు కారులో ఉన్న మరో వ్యక్తి కూడా ప్రాణాలు కోల్పోయారు.

# అరేబియా సముద్రంలో నౌక హైజాక్.. రంగంలోకి దిగిన భారత నౌకాదళం



తమ డిమాండ్లను నెరవేర్చుకోడానికి, తమ అనుచరులను విడిపించుకోడానికి తీవ్రవాదులు విమానలను హైజాక్ చేసిన ఘటనలు ఉన్నాయి. పెద్ద పెద్ద ఓడలు, వాణిజ్య నౌకలను కూడా హైజాక్ చేసిన ఘటనలు చోటుచేసుకున్నాయి. తాజాగా, యూరప్ ఖండంలోని ఓ ద్వీప దేశం మాల్టాకు చెందిన ఓ వాణిజ్య నౌక అరేబియాన్ సముద్రంలో హైజాక్‌కు గురైంది. సోమాలియా వెళ్తున్న ఎంవీ రుయెన్ నౌకలోకి కొందరు సముద్రపు దొంగలు చొరబడ్డారు. ఆ నౌక నుంచి మేడే కాల్ వచ్చింది

సోమాలియా తీరం మీదుగా వెళ్తోన్న మాల్టా నౌక గురువారం రాత్రి హైజాక్‌కు గురైనట్టు మెసేజ్ యుద్ధ నౌక, ఎయిర్‌క్రాఫ్ట్‌ను పంపిన నౌకాదళం వాణిజ్య నౌకను భద్రతను నిర్ధారించడానికి కట్టుబడి ఉంది' అని ప్రకటనలో పేర్కొంది. హైజాక్‌కు గురైన ఆ నౌకలో 18 మంది సిబ్బంది ఉన్నారని, దానిపై వారు నియంత్రణ కోల్పోయినట్లు యూకే మెరైన్ ట్రేడ్ ఆపరేషన్స్ వెల్లడించింది. రుయెన్ నౌకకు సాయంగా భారత

ఆరేబియా సముద్రంలో ఓ వాణిజ్య నౌకను సముద్రపు దొంగలు హైజాక్ చేశారు. నౌక నుంచి మేడే కాల్ రావడంతో భారత నౌకాదళం అప్రమత్తమైంది. ఐరోపా దేశం మాల్టాకు చెందిన ఎంవీ రుయెన్ వాణిజ్య నౌక... సోమాలియా తీరం మీదుగా వెళ్తుండగా హైజాక్‌కు గురయ్యింది. సముద్రపు దొంగలు చొరబడి నౌకను స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఆ నౌక నుంచి మేడే కాల్ రావడంతో నేవీ అప్రమత్తమైంది. మారిటైమ్ పెట్రోల్ ఎయిర్ క్రాఫ్ట్, యుద్ధ నౌకను రంగంలోకి దిపింపినట్టు నేవీ శనివారం అధికారిక ప్రకటన వెల్లడించింది. 'డిసెంబరు 14న రాత్రి సమయంలో ఎంవీ రుయెన్ నౌక యూకే మెరైన్ ట్రేడ్ ఆపరేషన్స్ పోర్టల్‌లో మేడే (అత్యవసర పరిస్థితిని తెలియజేసే) సందేశం పంపింది.. నౌకలోకి ఆరుగురు గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించారని ఆ మెసేజ్ సారాంశం. దీంతో భారత నేవీ వేగంగా స్పందించింది. అరేబియా సముద్రంలో గస్తీ నిర్వహిస్తున్న నావల్ మారిటైం పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లో విధుల్లో ఉన్న యాంటీ పైరసీ పెట్రోల్ యుద్ధ నౌకను అప్రమత్తం చేసింది' అని నేవీ తెలిపింది. 'భారత నౌకాదళం ఈ ప్రాంతంలో మొదటి ప్రతిస్పందనదారుగా ఉండటానికి, అంతర్జాతీయ భాగస్వాములు, స్నేహపూర్వక దేశాలతో పాటు నేవీ విమానం, యుద్ధ నౌక అక్కడకు చేరుకున్నాయి. ప్రస్తుతం అది సోమాలియా తీరం దిశగా ప్రయాణిస్తోంది. దాని పైనుంచే నేవీ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రయాణిస్తోంది. మరోవైపు, శనివారం తెల్లవారుజామున రుయెన్ నౌకను భారత యుద్ధనౌక విజయవతంగా అడ్డగించినట్లు నేవీ పేర్కొంది. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని, నిశితంగా గమనిస్తున్నామని చెప్పింది. కాగా, 2017 తర్వాత సోమాలియా పైరెట్లు నౌకలపై జరిపిన అతిపెద్ద దాడి ఇదే. ఈ నేపథ్యంలోనే అరేబియా సముద్రంలో ప్రయాణిస్తున్న నౌకలకు యూకే నేవీ హెచ్చరికలు పంపింది. సోమాలియా తీరం సమీపంలో అప్రమత్తంగా ఉండాలని సూచిం చింది. పరిస్థితులు అనుమానాస్పదంగా ఉంటే తక్షణమే రిపోర్ట్ చేయాలని తెలిపింది. కాగా, గత నెలలో టర్కీ నుంచి భారత్‌కు వస్తున్న ఇజ్రాయేల్ నౌకను యెమెన్‌కు చెందిన హౌతి తిరుగుబాటు దారులు ఎర్ర సముద్రంలో హైజాక్ చేశారు. ఇజ్రాయేల్‌లో అత్యంత సంపన్నుడైన అబ్రహాం రామి ఉంగర్‌కు చెందిన రే కార్ క్యారియర్స్ సంస్థ పేరుతో ఉన్న ఈ నౌకను బ్రిటన్ కంపెనీ యాజమాన్యంలో జపాన్ నిర్వహిస్తోంది. గాజాపై ఇజ్రాయేల్ దళాల దాడులను వ్యతిరేకిస్తూ హమాస్‌కు మద్దతుగా హౌతీ తిరుగుబాటు దారులు ఈ చర్యకు పాల్పడ్డారు.

# ఆరుసార్లు డెలివరీ.. అవాక్కైన కస్టమర్!

ఇంటిలో సరుకులు అయిపోవడంతో ఓ వ్యక్తి.. ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీలో ఆర్డర్ చేశాడు. తనకు అవసరమైన సామాన్లు ఎంపిక చేసి.. పేమెంట్ చేశాడు. తన ఖాతా నుంచి డబ్బులు డెబిట్ అయినా... ఆర్డర్ మాత్రం పెండింగ్ చూపింది. దీంతో మరోసారి ప్రయత్నించాడు. అప్పుడు కూడా అలాగే జరిగింది. చివరకు క్యాష్ ఆన్ డెలివరీ ఆప్షన్ పెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో వేరే యాప్‌లో ఆర్డర్ చేసుకుని సరుకులు తెప్పించుకున్నాడు. ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసిన ఓ వ్యక్తికి విచిత్రమైన అనుభవం ఎదురయ్యింది. తాను ఆర్డర్ చేసిన వస్తువు ఆరుసార్లు డెలివరీ అయ్యింది. ఒకరి తర్వాత ఒకరు ఆరుగురు తన తలుపుతట్టడంతో అతడు షాకయ్యాడు. తనకు ఎదురైన ఈ అనుభవాన్ని కస్టమర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా పంచుకున్నాడు. హరియాణాలోని గురుగ్రామ్‌కు చెందిన ప్రణయ్ లోయ అనే వ్యక్తి ఇంట్లో సరకుల కోసం స్విగ్గీ యాప్‌లో ఆర్డర్ పెట్టారు. ఆన్‌లైన్‌లో నగదును చెల్లించినప్పటికీ ఆర్డర్ స్టేటస్‌లో మాత్రం 'క్యాన్సిల్' అని చూపించింది. మరోసారి ఆర్డర్ పెట్టినా అలాగే జరిగింది. దీంతో కొన్ని వస్తువులను మాత్రమే ఆర్డర్ చేసి.. క్యాష్ ఆన్ డెలివరీ అని పెట్టినా ఫలితం లేకపోయింది. దీంతో విసిగిపోయిన ప్రణయ్.. మరో యాప్‌లో ప్రయత్నించాడు. జెప్టో యాప్‌లో తనకు అవసరమైన సరకులను ఆయన ఆర్డర్ పెట్టుకున్నారు. అయితే, కాసేపటికి ప్రణయ్ ఫోన్‌కు వరుసగా కాల్స్ రాక మొదలయ్యింది. తలుపు తెరిస్తే ఆయన గుమ్మం ముందు ఒకరి తర్వాత మరొకరు ఆరుగురు స్విగ్గీ డెలివరీ బాయ్స్ దర్శనమిచ్చారు. మొత్తం 20 లీటర్ల పాలు, 6 కిలోల దోశల పిండి, ఆరు ప్యాకెట్ల పైనాపిల్ సహా ఇతర సరుకులు ఆయన చేతిలో పెట్టారు. యాప్‌లో సాంకేతిక లోపం వల్లే ఇలా జరిగినట్లు తెలుస్తోంది. 'వీటిని నేనేం చేసుకోను?' అంటూ 'ఎక్స్' ద్వారా తన అనుభవాన్ని ప్రణయ్ పోస్ట్ చేశారు. 'పేదలకు పంచిపెట్టండి' అంటూ ఓ నెటిజన్ సూచించారు. ఈ పోస్ట్ ప్రస్తుతం ట్విట్టర్‌లో వైరల్ అవుతోంది. వేలాదిగా వ్యూస్, వందలాదిగా కామెంట్లు వచ్చాయి. దీనిపై స్విగ్గీ స్పందిస్తూ.. అంతరాయానికి చింతిస్తున్నామని పేర్కొంది. మీకు సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని, దయచేసి మీ ఆర్డర్ ఐడీని మాకు పంపితే వెంటనే పరిశీలిస్తామని తెలిపింది.

## ఓట్లు లాగేందుకు రూ.10వేల లంచం
### బీహార్ ప్రచారంలో ప్రియాంక

పాట్నా: రూ.10వేలు ఇచ్చి, ఓట్లు కొల్లగొట్టొచ్చని భాజపా భావిస్తోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకాగాంధీ విమర్శించారు. కతిహార్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడారు. ఒకప్పుడు మహాత్మాగాంధీ చేసిన పోరాటమే కాంగ్రెస్ చేస్తోంది. ప్రధాని మోదీ ప్రభుత్వ రంగ సంస్థలు అన్నింటిని తన ఇద్దరు కార్పొరేట్ స్నేహితులకే అప్పగిస్తున్నారు. ఆయన కట్టా వంటి పదాలను ఉపయోగించి, ప్రజలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అంటూ దుయ్యబట్టారు. ఎన్నికల వేళ బిహార్ ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజనను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున 75 లక్షల మంది మహిళల ఖాతాల్లోకి డబ్బు జమ చేయడం దాని ఉద్దేశం. మహిళా సాధికారత, స్వయం ఉపాధి కల్పించే దిశగా రూ.7,500 కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభించారు.

## వేడెక్కుతున్న బీహార్ ఎన్నికల ప్రచారం

పాట్నా: బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికార, విపక్ష పార్టీలు పదునైన వ్యాఖ్యలతో విమర్శలు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఇటీవల చేపలవేట కోసం మత్స్యకారులతో కలిసి చెరువులోకి దిగారు. దానిని ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. బిహార్ చేపలను చూడటానికి పెద్దపెద్దవాళ్లు వస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో మునిగిపోయేందుకు ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. బిహార్‌లో చేపలు పట్టడానికి ఇప్పుడు పెద్దపెద్ద వాళ్లు వస్తున్నారని, కొందరు ఎన్నికల్లో మునిగిపోయేందుకు ప్రాక్టీస్ చేస్తున్నారని ప్రధాని మోడీ ఛలోక్తులు విసిరారు. కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఇటీవల బిహార్ ఎన్నికల ప్రచారానికి వెళ్లినప్పుడు బెగుసరాయి జిల్లాలో మత్స్యకారులతో కలిసి చెరువులోకి దిగడం, చేపలు పట్టడంపై ప్రధాని నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లోని సీతామర్హిలో శనివారం నాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ, ఒకానొక సమయంలో బిహార్ ఇతర రాష్ట్రాల నుంచి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి చేపలను సేకరించేదని, కానీ మత్స్యశాఖకు సంబంధించి తాము తీసుకున్న చర్యల కారణంగా బిహార్ ఇప్పుడు చేపల పెంపకంలో స్వయం సమృద్ధిని సాధించిందని చెప్పారు. అంతేకాకుండా ఇతర రాష్ట్రాలకూ ఎగుమతి చేస్తోందని అన్నారు. ఇక్కడి చేపలను చూసేందుకు పెద్దపెద్ద వాళ్లు కూడా వస్తున్నారని, కొందరు చెరువుల్లో డైవింగ్ చేస్తుంటే, మరికొందరు బిహార్ ఎన్నికల్లో మునిగిపోయేందుకు ప్రాక్టీస్ చేస్తున్నారంటూ పరోక్షంగా రాహుల్‌పై సెటైర్ వేశారు. కొన్నిరోజుల క్రితం బెగుసరాయ్ జిల్లాలో మత్స్యకారులతో కలిసి రాహుల్ చేపలు పట్టేందుకు వెళ్లారు. అప్పుడు ఆయన వెంట మాజీ మంత్రి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ వ్యవస్థాపకుడు, విపక్ష కూటమి డిప్యూటీ సీఎం అభ్యర్థి ముకేశ్ సాహ్నీ కూడా ఉన్నారు. చేపలు పట్టేందుకుగానూ సాహ్నీ నీళ్లలోకి దిగి వలవేశారు. కాసేపటికి రాహుల్ గాంధీ సైతం నీళ్లలో దూకారు. మత్స్యకారులతో కలిసి చేపలు పట్టారు. ఈత కొట్టారు. ఆ సందర్భంగా జాలర్లతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వేట నిషేధిత కాలంలో మత్స్యకారుల కుటుంబాలకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం, బీమా సదుపాయం, చేపల మార్కెట్‌ల ఏర్పాటు, మత్స్య సంపద కోసం జలవనరుల పునరుద్ధరణ వంటి హామీలు ఇచ్చారని కాంగ్రెస్ వెల్లడించింది.

## విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు

హైదరాబాద్: రెండు రోజుల నుంచి భారత్‌లోని పలు విమానాశ్రయాల్లో గందరగోళ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి ఢిల్లీలోని ఏటీసీ ఆటోమేటిక్ వ్యవస్థ పని చేయలేదు. దీంతో వందల విమానాలు రద్దు చేయాల్సి వచ్చింది. మధ్యాహ్నానికి ముంబైలో అదే పరిస్థితి ఏర్పడింది. ఇంకా అక్కడ పరిస్థితులు ఇప్పుడిప్పుడే కొలిక్కి వస్తున్నాయి. ఇప్పుడు తాజాగా హైదరాబాద్‌లో శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు ఆందోళన చేపట్టారు. ఇలా వరుసగా విమానాశ్రాయాల్లో జరుగుతున్న పరిణామాలపై కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టింది. దేశంలోని వివిధ విమానాశ్రయాల్లోని ఏటీసీ అటోమేటిక్ వ్యవస్థ పని చేయలేదు. 36 గంటలు దాటిన తర్వాత ఢిల్లీ, ముంబై, శివమొగ్గ ఎయిర్‌పోర్టుల్లో పరిస్థితులు కంట్రోల్‌లోకి వస్తున్నాయి. అందుకే శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ ప్రాంతాలకు వెళ్లే విమానాలను రద్దు చేశారు. ఈ విషయాన్ని ప్రయాణికులకు చెప్పకుండా రద్దు చేయడం గందరగోళానికి కారణమైంది. తమకు ముందస్తు సమాచారం లేకుండా ఇలా చేయడం ఏంటని ప్రయాణికులు ఆందోళనబాట పట్టారు. దీంతో ఎయిర్‌పోర్ట్‌లో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి కౌలాలంపూర్, వియత్నాం, గోవా వెళ్లే విమానాలను అర్ధాంతరంగా రద్దు చేశారు. సాంకేతిక కారణాలతో ఈ చర్యలు తీసుకున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఢిల్లీ, ముంబై, శివమొగ్గ వెళ్లే విమానాలను కూడా రద్దు చేశారు. దీనికి మాత్రం అక్కడ ఏటీసీ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెబుతున్నారు. అర్ధరాత్రి వేళలో ఇలా నిర్ణయం తీసుకోవడంతో ప్రయాణికులు ఆందోళన చేపట్టారు. ఎందుకు ఇలాంటి పని చేశారని సిబ్బందిని ప్రశ్నిస్తే రూడ్‌గా సమాధానం చెప్పారని మండిపడ్డారు. గంటల తరబడి ఎదురు చూస్తున్నా వారి నుంచి సరైన స్పందన రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్సాంకేతిక సమస్య పరిష్కారమైందనివిమాన కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని ఢిల్లీ విమానాశ్రయ అథారిటీ ప్రకటించింది. పరిస్థితి ఇప్పుడు సాధారణ స్థితికి చేరుకుంటుందని అందులో పేర్కొంది. ఢిల్లీ విమానాశ్రయ అథారిటీ ఇచ్చిన ప్రకటనలో ఇలా ఉంది , "ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ విమాన ప్రణాళిక ప్రక్రియకు సహాయపడే ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్ ను ప్రభావితం చేసే సాంకేతిక సమస్య క్రమంగా మెరుగుపడుతోంది. ఢిల్లీ విమానాశ్రయంలో విమాన కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. సంబంధిత అధికారులందరూ అసౌకర్యాన్ని తగ్గించడానికి పనిచేస్తున్నారు. తాజా విమాన సంబంధిత సమాచారం కోసం ప్రయాణీకులు తమ విమానయాన సంస్థతో సన్నిహితంగా ఉండాలని సూచించారు." గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు ఢిల్లీ విమానాశ్రయంలో 800 కంటే ఎక్కువ విమానాలు ప్రభావితమయ్యాయి. సాంకేతిక సమస్య కారణంగా మూసివేశారు.

## పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య ఘర్షణలు

ఇస్లామాబాద్: పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య నెలకొన్న సరిహద్దు ఉద్రిక్తతలను తగ్గించేందుకు జరిగిన శాంతి చర్చలు విఫలమయ్యాయి. ఖతార్, టర్కీ దేశాల మధ్యవర్తిత్వంలో ఇస్తాంబుల్‌లో రెండు రోజుల పాటు జరిగిన ఈ సమావేశాలు ఎటువంటి ఫలితం తేలకుండానే ముగిశాయి. చర్చలు విఫలమవడానికి పాకిస్థాన్ బాధ్యతారహిత వైఖరే కారణమని ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ పాలకులు తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో ఇరు దేశాల మధ్య ఘర్షణలు కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. శనివారం ఉదయం తాలిబన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ సోషల్ మీడియాలో ఒక ప్రకటన విడుదల చేశారు. "ఈ చర్చల్లో పాకిస్థాన్ తన భద్రతా వైఫల్యాలన్నింటినీ ఆఫ్ఘనిస్థాన్‌పై నెట్టే ప్రయత్నం చేసింది. అదే సమయంలో ఆఫ్ఘన్ భద్రతకు గానీ, తమ సొంత భద్రతకు గానీ బాధ్యత వహించడానికి ఎలాంటి సుముఖత చూపలేదు. పాక్ అనుసరించిన బాధ్యతారహితమైన, సహకరించని వైఖరి వల్లే చర్చలు విఫలమయ్యాయి" అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, పాకిస్థాన్ కూడా చర్చల్లో ఎలాంటి పురోగతి లేదని శుక్రవారమే అంగీకరించింది. అంతర్జాతీయ సమాజానికి ఇచ్చిన హామీ మేరకు తాలిబన్లు ఉగ్రవాదాన్ని అరికట్టడంలో విఫలమయ్యారని పాక్ ఆరోపిస్తోంది. ముఖ్యంగా, తమ దేశంలో అనేక దాడులకు పాల్పడుతున్న తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులకు ఆఫ్ఘన్ ప్రభుత్వం ఆశ్రయం కల్పిస్తోందని ఇస్లామాబాద్ ఆరోపిస్తోంది.

# ఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తోంది



హైదరాబాద్: దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే విధంగా భారతీయ జనతా పార్టీ అవకతవకలకు పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. గాంధీ భవన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటు చోరీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పోరాటంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ఇప్పటివరకు 5 కోట్ల మందికిపైగా ప్రజలు మద్దతు తెలిపారని వెల్లడించారు. లోక్‌సభతో పాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేసిన అవకతవకలను కాంగ్రెస్ పార్టీ ఆధారాలతో సహ నిరూపిస్తోందని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. కర్ణాటకలోని మహదేవ్‌పుర నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో జరిగిన భారీ తప్పిదాలు, బీజేపీ చేసిన మోసాలను రాహుల్ గాంధీ ఆధారాలతో సహ బయటపెట్టినా ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీ చేసిన కుట్రలను రాహుల్ గాంధీ స్పష్టమైన రుజువులతో నిరూపించారని ప్రస్తావించారు. హర్యానాలో 25 లక్షలకుపైగా నకిలీ ఓటర్లు, 5 లక్షల డూప్లికేట్ ఓటర్లు, వందలాది తప్పుడు చిరునామాలు, వేలాది తప్పు ఫోటో వివరాలు ఉన్నాయని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఒకే మహిళ ఫోటోతో 22 ఎంట్రీలు, 100 ఓటరు కార్డులు ఉన్నట్టుగా రాహుల్ గాంధీ నిర్ధారించారని ఆయన వివరించారు. ఇదే తరహాలో బీహార్‌లో కూడా బీజేపీ సహకారంతో "సర్" పేరుతో సంబంధం లేని ఓట్లను తొలగించిందని ఆయన విమర్శించారు. ఓటు చోరీ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రస్తుత ఎన్నికల సంఘం బీజేపీ చెప్పుచేతుల్లో ఉందని, ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు .ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాహుల్ గాంధీ బిహార్‌లో ప్రారంభించిన 'ఓటు అధికార్ ర్యాలీ' బీజేపీలో వణుకు పుట్టించిందని మహేష్ గౌడ్ అన్నారు. హర్యానాలో అనుసరించిన ఫార్ములాను ఉపయోగించి బీజేపీ ఇప్పుడు బీహార్‌లో గెలవాలని ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. గతంలో జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో పక్క జిల్లాల ఓటర్లను నమోదు చేసి, బీజేపీ సహకారంతో బీఆర్ఎస్ గెలిచిన ఉదాహరణను ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన ఓటు చోరీలను ప్రజలు అర్థం చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. "ఇందిరా గాంధీ ఏనాడు అవకతవకలకు పాల్పడలేదు. ఓటు హక్కును కాలరాసే హక్కు ఎవరికీ లేదు" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, అల్లం భాస్కర్, హనుమంతు రావు, లింగం యాదవ్, గజ్జి భాస్కర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను పెద్ద మెజారిటీతో గెలిపించవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం మీ ప్రార్థనా మందిరాలలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ క్యాబినెట్ మొత్తం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ సమాజ హితం కోసం ప్రజా ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని,

ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మొత్తం సమాజం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత, అరచేతుల్లో పెట్టి రక్షించుకోవాల్సిన కర్తవ్యం ప్రజలపై ఉందన్నారు. నవీన్ యాదవును గెలిపించి ఈ ప్రభుత్వాన్ని దీవించి ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఓటర్లపైనే ఉందన్నారు.

# రియాజ్ ఎన్‌కౌంటర్ ఫేక్

**రియాజ్‌ది ఎన్‌కౌంటర్ కాదు లాకప్‌డెత్**

**పోలీసులే రియాజ్ కొట్టి చంపేశారు**

**ఎన్‌కౌంటర్‌గా కట్టుకథలు అల్లుతున్నారు**

**ఘటనపై సమగ్ర విచారణ జరిపించండి**

**పోలీసులపై రియాజ్ ఫ్యామిలీ ఆరోపణలు**

హైదరాబాద్: తెలంగాణలో సంచలనం సృష్టించిన రియాజ్ ఎన్‌కౌంటర్ కేసు మరో మలుపు తిరిగింది. ఇది కచ్చితంగా ఫేక్ ఎన్‌కౌంటర్ అని రియాజ్ ఫ్యామిలీ ఆరోపిస్తోంది. ఆయన్ని కాల్చేసి తర్వాత ఎన్‌కౌంటర్‌గా కట్టుకథలు అల్లుతున్నారని విమర్శిస్తున్నారు. ప్రమోద్‌ను కూడా హత్య చేసింది రియాజ్ కాదని అనుమానం వ్యక్తం చేశారు. కానిస్టేబుల్ ప్రమోద్ హత్యపై లోతుగా విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. కానిస్టేబుల్ ప్రమోద్‌ను నిజంగా హత్య చేసిన వాడిని అరెస్ట్ చేసి.. ప్రమోద్ కుటుంబానికి న్యాయం చేయాలని అంటున్నారు. రియాజ్ కుటుంబంపై ఇప్పటికి వేధింపులు జరుగుతున్నాయని... ఆ కుటుంబంలోని చిన్న పిల్లలను రోడ్ల మీద వేధిస్తున్నారని... దీనిపై వాళ్ళకు న్యాయం జరగాలి అభ్యర్థిస్తున్నారు. మొత్తం కేసులో ఆసిఫ్ పాత్ర ఉందని రియాజ్ కుటుంబ సభ్యులు అనుమాన పడుతున్నారు. అతనిపై లోతుగా విచారణ చేయాలన్నారు. ఈ బూటకపు ఎన్‌కౌంటర్‌లో భాగమైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులకు తాము వ్యతిరేకం కాదని ఈ ఎన్‌కౌంటర్‌ను కొందరు పోలీసులు కుట్రపూరితంగా చేశారని మండిపడుతున్నారు. సీబీఐతో విచారణ జరిపించాలని తెలంగాణ ప్రభుత్వానికి అభ్యర్థించామని వారు వినకపోయే సరికి జాతీయ స్థాయిలో పోరాడుతున్నామని అన్నారు. మీడియాతో మాట్లాడిన సందర్భంగా రియాజ్ తల్లి భావోద్వేగానికి గురయ్యారు. "నా కొడుకు మెడ విరిచేశారు. పొట్టలో నుంచి పేగులు బయటకు వచ్చాయి. దారుణంగా చంపేశారు. నా కొడుకు నిజంగా హంతకుడు అయితే ఆ ఆధారాలు చూపించండి. నాకు మనశ్శాంతిగా ఉంటుంది. ఏ తల్లికైన కొడుకు కొడుకేగా.. నా కొడుకుకు జరిగినట్లు ఎవరికి జరగకూడదు. నా కొడుకు చనిపోయినప్పుడు, అంతిమ యాత్రలో తీసుకెళ్తుంటే పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. నా కొడుకు అంతిమ యాత్రలో పోలీసులు వచ్చి ఎక్కడా ఆగనివ్వకుండా పంపించేశారు. శ్మశాన వాటికలో అంత్యక్రియలు చేస్తుంటే, ఇక్కడ చేయకూడదు అని వెళ్లగొట్టారు. ఎవరి కొడుకుకైనా ఇలాంటి పరిస్థితి రాకూడదు." అని కంటతడి పెట్టుకున్నారు. రియాజ్ ఎన్‌కౌంటర్ ఘటనపై సోషల్ యాక్టివిస్ట్ మాట్లాడుతూ... రియాజ్ ఒక పోలీస్ అధికారిని నిజంగా చంపితే అతను నిజామాబాద్‌లో ఉంటాడా.. వాళ్ళ ఫ్యామిలీని తీసుకొని పారిపోడా? పోలీసులు తన కుటుంబాన్ని హింసిస్తున్నారని రియాజ్ తానే స్వయంగా లొంగిపోయాడు. లొంగిపోయిన తరువాత పోలీసులు అతనిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి, చిత్రహింసలు పెట్టారు. అతను కస్టడీలోనే చనిపోయాడు. రియాజ్ చనిపోయాక అతన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి, 407 ఖైదీల రూంలో పెట్టారు, 4వ ఫ్లోర్‌లో ఉన్న రోగులు అందరిని ఖాళీ చేయించారు. చేతులు కట్టేసి ఉంటాయి.. రియాజ్ మెడ విరిగిపోయింది, శరీరం మీద తీవ్ర గాయాలు ఉన్నాయి. అలాంటి మనిషి పోలీసులను ఎదిరించి గన్ లాక్కుంటాడా?. అలా చెప్పి, పోలీసుల ఉన్నతాధికారుల సమక్షంలో మృతదేహానికి మూడు బుల్లెట్లను కాల్చారు. రియాజ్ కస్టడీలో బతికే ఉంటే ఆసుపత్రికి తీసుకెళ్లినప్పుడు నడుచుకుంటునో, వీల్ చైర్‌లోనో తీసుకెళ్తారు కదా.. ఆ సీసీటీవీ ఫుటేజ్ చూపించడం లేదు. మృతదేహం చూశాక అతని మెడ ఊగిపోతోంది, ముక్కు విరిగిపోయింది, పెదాలు పగిలిపోయాయి. దీనిపై సీబీఐ ఎంక్వేరీ వేసి నిజానిజాలు బయటకు చెప్పాలి.

# ప్రభుత్వ సంక్షోభ హాస్టళ్లు !

సంక్షేమ హాస్టళ్లు సంక్షోభ హాస్టళ్లుగా మారుతున్నాయి. ఉమ్మడి ఏపిలో ఎలా ఉన్నాయో..ఇప్పుడు రాష్ట్రం రెండుగా విడిపోయాక కూడా వాటి స్వరూప స్వభావాలు మారలేదు. పిల్లల పేరు చెప్పి కొందరు పందికొక్కుల్లా బలుస్తున్నారు. వార్డెన్లు భయం లేకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. అన్నింటికి మించి సంక్షేమ హాస్టళ్లో కాలం వెళ్లదీస్తున్న పిల్లల జీవితం ఎప్పుడు ఎలా ముగుస్తుందో తెలియడం లేదు. అమ్మాయిలైతే బలవంతపు అత్యాచారాలకు గురవుతున్నారు. ఇదో రకమైన హింస. ఇందులో బయటకు వచ్చే కేసులు కొన్ని మాత్రమే. ఇకపోతే సరైన ఆహారం ఉండదు. సరైన వసతి ఉండదు. నాసిరకం ఆహారంతో వాంతులు విరేచనాలతో ఆస్పత్రి పాలు కావడం, అందులో కొందరు మృత్యువాత పడడం... తలంలిదండరులకు క్షోభ మిగల్చడం అన్నది భేతాళ కథల్లా సాగుతున్నాయి. ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ హాస్టళ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. హాస్టళ్లలో ఉండే పిల్లలను పురుగుల్లా చూస్తున్నారు. ఎలాంటి రక్షణ ఉండదు. తల్లిదండ్రులకు దూరంగా ఇక్కడ ఇంత తింటూ చదువుకుందామని వచ్చిన వారికి ఈసడింపులు షరామామూలే. పదేళ్లపాటు తెలంగాణను ఏలిన కల్వకుంట్ల కుటుంబం హాస్టళ్లను బాగుచేసివుంటే ఇవాళ జరుగుతున్న ఘోరాలు జరిగేవా అన్నది ఆలోచించాలి. కానీ వారు చేయలేదు. తమ కాలంలో జరిగిన అనర్థాలే ఇప్పుడూ జరుగుతున్నాయి. వీటిపై గగ్గోలు పెట్టడం కెటిఆర్, హరీష్ రావులకు అలవాటయ్యింది. ఎపిలో కూడా ఇంతకుమించి ఘటనలు జరుగుతున్నాయి. ఘనత వహించిన చంద్రబాబు పాలనలో కూడా వాటి రూపురేఖలు ఏమీ మారడం లేదు. విద్య,వైద్యానికి పెద్దపీట వేయాల్సిన పాలకులు ఓట్ బ్యాంకు రాజకీయాలతో డబ్బు వృధా చేసే పథకాలను మోస్తున్నారు. ఇకపోతే అక్షరాస్యతలో బాగా వెనుకబడిన గిరిజన ప్రాంతాలపై ప్రేమ ఒలకబోయడమే తప్పు నిజంగానే వారిని ఉద్దరించే కార్యక్రమాలు శూన్యం. గిరిజన ప్రాంతాలలో అక్షరాస్యత పెంచాలనే లక్ష్యంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 46 గిరిజనులకు విద్య, రక్షణ, సదుపాయాలు కల్పించాలని పేర్కొంది.గిరిజనుల విద్య కోసం చేసిన కృషిని కూడా విస్మరించలేం. అయితే అది వారు స్వయంగా ఎదిగేలా చేయడం లేదన్నదే బాధ. ఈ క్రమంలో ఆశ్రమ, గురుకుల పాఠశాలలు, గిరిజన ప్రాథమిక పాఠశాలలను నెలకొల్పి అక్షరాస్యత కోసం, విద్య కోసం సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేసినా వాటిని బలోపేతం చేయడంలో ఇరు రాష్ట్రాల్లో పాలకులు విఫలం అయ్యారు. గిరిజనులకు విద్యను అందిస్తూ వారిని అన్ని విధాలా సామాజిక వివక్షతల నుంచి, దోపిడీ నుంచి రక్షించాల్సి ఉంది. వారు చదువుసంధ్య లేక కేవలం గూడేలకు పరిమితం కాకుండా చూడాలి. షెడ్యూలు ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలను ప్రకటించింది. అయినా వారి గూడాలకు నేటికీ రోడ్డు లేదు. సరైన చదువు, వైద్యం లేదు. అనేక ప్రాంతాల్లో గిరిజన హాస్టళ్లు బాలారిష్టాలతోనే కొనసాగుతున్నాయని ఆయా ప్రాంతాలలో జరిగే సంఘటనలే నిరూపిస్తున్నాయి. నేటికీ గిరిజన ప్రాంతాల నుండి ఆసుపత్రికి రావాలంటే డోలీ మోతలు చూస్తున్నాము. ఆ ప్రాంత ప్రజలపైగల బాధ్యతా రాహిత్యం విద్యార్థులు చదువుకునే సంక్షేమ గృహాలపై కూడా కొనసాగుతున్నది. ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్నపుడు తాగునీరు లేక, మరుగుదొడ్లు లేక రోగాల బారినపడి చనిపోయిన ఘటనలను చూశాం. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లోని కురుపాం మండల కేంద్రంలోగల గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన ఘటన వరకు రాష్ట్రాన్ని కుదిపివేశాయి. ఇద్దరు బాలికలు చనిపోవడం, 138 మంది పచ్చ కామెర్లతో ఆసుపత్రిపాలు కావడం సంక్షేమ హాస్టళ్ల పట్ల ప్రభుత్వం ఏ విధంగా శ్రద్ధ చూపుతున్నదో అర్థం అవుతున్నది. క్వాంటం కంప్యూటింగ్, ఎఐ అంటూ నిత్యం ఫ్లలె వేస్తున్న చంద్రబాబు ఈ హాస్టల్ల దుస్థితి తెలుసుకోక పోవడం దురదృష్టకరం. తెలుగు రాష్ట్రాల్లో గిరిజన సంక్షేమ హాస్టళ్లు ఎక్కువ శాతం సౌకర్యాల లేమితో కునారిల్లుతున్నాయి. బాలికల వసతి గృహాలు సరిపడినన్ని లేక అత్యంత దయనీయంగా వున్నాయి.. పాఠాలు బోధించడానికి, బాలికలు నిద్రించడానికి, సామానులు భద్రపరచడానికి, భోజనాలు చేయడానికి అన్నింటికీ ఒకటి రెండు గదులతో సరిపుచ్చు తున్నారు. చెప్పాలంటే గురుకులాలు సమస్యల నిలయాలుగా ఉన్నాయి. బాలికల ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు ఒక్క ఆశ్రమ పాఠశాలలో కూడా ఎ.ఎన్.ఎం లు లేరు. గురుకులాలలో ఉన్నప్పటికీ తగిన మందులు, సౌకర్యాలు కల్పించడంలేదు. ఆశ్రమ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు భయపడి ఆందోళనతో స్వంత డబ్బులతో ఆరోగ్య కార్యకర్తలను నియమించుకుంటున్నారు. రెండు దశాబ్దాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. పాలకులు మారుతున్నా పరిస్థితులు మారడం లేదు. వార్డెన్ పోస్టులు శాశ్వత ప్రాతిపదికన లేనందున ఉపాధ్యాయులే

ఒకవైపు బోధన మరోవైపు, పిల్లల బాధ్యత చూడటం జరుగుతోంది. వైద్యపరమైన సేవలు అందించడానికి

సిబ్బంది లోపం కూడా విద్యార్థులకు శాపంగా మారుతున్నది. విద్యార్థుల అనారోగ్య పరిస్థితులలో మెడికల్ ఖర్చు భరించేందుకు తగిన నిధిని సమకూర్చడం లేదు. సంక్షేమ హాస్టళ్లలో చిన్నపిల్లల ఆలనా పాలన చూసే ఆయాలు గాని, టీచర్లు గాని ప్రత్యేకంగా లేకపోవడం వలన పిల్లల మానసిక, శారీరక, విద్యాపరమైన అంశాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. నిజానికి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలను ఏర్పాటు చేసి గుణాత్మక విద్యను అందివ్వాలి. తద్వారా సామాజికంగా, ఆర్థికంగా మెరుగైన జీవన పరిస్థితులు కల్పించాలి.



## ఇండస్ట్రియల్ హబ్‌గా కుప్పం

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. పారిశ్రామిక ప్రగతికి పెద్దపీట వేస్తూ, ఒకే రోజు ఏకంగా ఏడు భారీ పరిశ్రమలకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. రూ.2,203 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చే ఈ పరిశ్రమల కోసం 241 ఎకరాల స్థలం కేటాయించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 22,330 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఒకప్పుడు అత్యంత వెనుకబడిన ప్రాంతంగా ఉన్న కుప్పాన్ని పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు కానున్న ఈ ఏడు సంస్థల్లో దేశంలోని దిగ్గజ కంపెనీలు ఉన్నాయి. ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన హిందాల్కో సంస్థ రూ.586 కోట్లతో మొబైల్, ల్యాప్‌టాప్ వంటి టెక్ పరికరాల విడిభాగాల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. శ్రీజా డైరీ రూ.290 కోట్లతో సమీకృత డెయిరీ, పశువుల మేత ప్లాంటును, ఏస్ ఇంటర్నేషనల్ సంస్థ రూ.525 కోట్లతో గ్రీన్ ఫీల్డ్ డెయిరీ ఉత్పత్తుల కాంప్లెక్స్‌ను, ఎస్వీఎఫ్ సోయా రూ.373 కోట్లతో వంట నూనెల తయారీ యూనిట్‌ను స్థాపించనున్నాయి. వీటితో పాటు మదర్ డైరీ రూ.260 కోట్లతో పండ్ల రసాల యూనిట్‌ను, ఇ-రాయిస్ ఈవీ రూ.200 కోట్లతో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కేంద్రాన్ని, అలీప్ సంస్థ రూ.27 కోట్లతో మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేక పార్కును అభివృద్ధి చేయనుంది. ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపారు. సింగిల్ విండో విధానం ద్వారా పరిశ్రమలకు త్వరితగతిన అనుమతులు ఇస్తున్నామని, భవిష్యత్తులో స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఏరో స్పేస్ సిటీలను ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు కూడలిగా ఉన్న కుప్పం భౌగోళిక ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. ఈ పరిశ్రమల రాకతో కేవలం యువతకు ఉద్యోగాలే కాకుండా, స్థానిక రైతులు, మహిళలకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరనుంది. శ్రీజా డెయిరీ రోజుకు నాలుగు లక్షల లీటర్ల పాలను, మదర్ డైరీ పండ్లను, ఎస్వీఎఫ్ సోయా స్థానిక పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తాయని, దీనివల్ల పాడి, వ్యవసాయ రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని సీఎం తెలిపారు. ప్రత్యేకంగా మహిళల కోసం అలీప్ సంస్థ నిర్మిస్తున్న 'మహిళా శక్తి భవన్' ద్వారా 4,000 మందికి ఉపాధి, శిక్షణ లభిస్తాయని చెప్పారు. ఈ ఏడాదిలో డ్వాక్రా, మెప్మా సంఘాల నుంచి లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. "వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్, వన్ ఫ్యామిలీ-వన్ ఏఐ నిపుణుడు అనే పాలసీలతో చరిత్రను తిరగరాస్తాం" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ ఏడు కంపెనీలే కాకుండా త్వరలోనే రూ.6,339 కోట్ల పెట్టుబడితో మరో 8 సంస్థలు కుప్పానికి రానున్నాయని, వాటి ద్వారా అదనంగా 43 వేల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని చంద్రబాబు శుభవార్త చెప్పారు. దీంతో బ్యాటరీ టెక్నాలజీ, మెడికల్ డివైసెస్, ఫుడ్ లాజిస్టిక్స్ వంటి రంగాల్లో కుప్పం కీలక కేంద్రంగా మారనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కరవును దూరం చేసేందుకు 700 కిలోమీటర్ల దూరం నుంచి హంద్రీ-నీవా జలాలను కుప్పానికి తీసుకొచ్చామని, దీంతో తాగు, సాగు, పారిశ్రామిక అవసరాలకు నీటి కొరత ఉండదని హామీ ఇచ్చారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ, సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు.

## ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతామని, ఈ వ్యవహారంలో ఇప్పటికే నలుగురు కింగ్‌పిన్‌లను గుర్తించామని అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. శనివారం తిరుపతి జిల్లాలో పర్యటించిన ఆయన, మామండూరు అటవీ ప్రాంతంతో పాటు మంగళంలోని ఎర్రచందనం గోదామును పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లో అటవీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఎర్రచందనం చెట్టుకు గొప్ప ఆధ్యాత్మిక చరిత్ర ఉంది. ఇది సాక్షాత్తు వేంకటేశ్వరస్వామి గాయం నుంచి పుట్టిందని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి పవిత్రమైన సంపదను కొందరు అక్రమంగా తరలిస్తున్నారు. శేషాచలం అడవుల్లో స్మగ్లర్లు దాదాపు 2 లక్షల చెట్లను నరికి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు ఇప్పటికే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశామని, జిల్లాల ఎస్పీలతో సమీక్ష నిర్వహించామని తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా కట్టడి చేసేందుకు కర్ణాటక ప్రభుత్వంతో ఒప్పందం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ విషయంపై సీఎం సిద్దరామయ్యను కోరినట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. "ఇప్పటికే నలుగురు ప్రధాన స్మగ్లర్లను గుర్తించాం. వారిని పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఒకసారి ఆపరేషన్ మొదలుపెడితే వెనుదిరిగే ప్రసక్తే ఉండదు. 'ఆపరేషన్ కగార్'ను అమలు చేస్తున్న ఈ దేశంలో స్మగ్లర్ల ఆట కట్టించడం పెద్ద కష్టం కాదు" అని ఆయన స్పష్టం చేశారు. స్మగ్లర్లు స్వచ్ఛందంగా ఈ అక్రమ కార్యకలాపాలను ఆపకపోతే అటవీ చట్టం ప్రకారం వారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. పర్యావరణాన్ని ధ్వంసం చేస్తే చూస్తూ ఊరుకోబోమని, ఈ అక్రమ నరికివేతలో స్థానిక ప్రజలు, తమిళనాడు కూలీలు భాగస్వాములు కావొద్దని విజ్ఞప్తి చేశారు. ఎర్రచందనాన్ని కాపాడే బాధ్యత వేంకటేశ్వరస్వామి భక్తులపై కూడా ఉందని ఆయన గుర్తుచేశారు. అయితే, పట్టుబడకుండా స్మగ్లింగ్‌లో తరలిపోయిన ఎర్రచందనం ఇంకా చాలా ఉందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఒక అంచనా ప్రకారం, ఆ ఐదేళ్ల కాలంలో రూ. 8 వేల కోట్ల నుంచి రూ. 10 వేల కోట్ల విలువైన ఎర్రచందనం స్మగ్లింగ్ జరిగిందని తెలిపారు. మన రాష్ట్రం నుంచి తరలిపోయిన ఎర్రచందనం కర్ణాటకలో పట్టుబడగా, ఆ రాష్ట్ర ప్రభుత్వం వాటిని వేలం వేసి రూ. 140 కోట్లు సొమ్ము చేసుకుందని పవన్ కళ్యాణ్ గుర్తు చేశారు. ఇంత భారీ స్థాయిలో స్మగ్లింగ్ జరుగుతున్నా, గత ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ఎవరూ దీనిపై బాధ్యత తీసుకోలేదని ఆయన విమర్శించారు. శేషాచలం అడవుల్లో ఇప్పుడు పెద్ద పెద్ద ఎర్రచందనం చెట్లు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌పై నియంత్రణ కోసం ఇతర రాష్ట్రాల మధ్య సమన్వయం అవసరమని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. తమ ఎర్రచందనం నేపాల్ వంటి ఇతర దేశాల్లో కూడా దొరుకుతోందని తెలిపారు. అన్ని రాష్ట్రాల మధ్య ఏపీకి ఒప్పందం ఉండాలని, ఎక్కడ దొరికినా ఆ ఎర్రచందనాన్ని తమ రాష్ట్రానికి అప్పగించేలా ఒప్పందం జరిగిందని ఆయన వివరించారు.

# ముదిరిన మంగళసూత్రం వివాదం



గాయని చిన్మయిపై అసభ్య ట్రోల్స్ గనర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్‌కు ఫిర్యాదు

ప్రముఖ సినీ గాయని చిన్మయి శ్రీపాద మరోసారి సోషల్ మీడియాలో ట్రోలింగ్ బారిన పడింది. సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు తనను, తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని ఆమె హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ దృష్టికి తీసుకెళ్లింది. చిన్మయి చేసిన ఫిర్యాదు ప్రకారం సోషల్ మీడియాలో కొంత మంది వ్యక్తులు చాటింగ్ ద్వారా తనను ఉద్దేశిస్తూ రాయడానికి వీలు లేని అసభ్య పదాలతో వేధిస్తున్నారు. తాను సాధారణంగా ట్రోలింగ్‌ను పట్టించుకోనప్పటికీ, ఈసారి ట్రోలర్స్ తన పిల్లలను కూడా ట్రోలింగ్‌లోకి లాగి, వారు చనిపోవాలని కోరుకుంటున్నట్లు వ్యాఖ్యానించడంతో తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ముఖ్యంగా, 'మంగళసూత్రం' ధరించడం గురించి తన భర్త, నటుడు రాహుల్ రవీంద్రన్ ఇటీవల చేసిన కామెంట్స్‌పై ఒక యువకుడు అసభ్యంగా ట్రోల్ చేయడాన్ని చిన్మయి పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే చిన్మయి ఫిర్యాదుపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ తక్షణమే స్పందించారు. ఈ విషయంపై వెంటనే స్పందించాలంటూ సైబర్ క్రైమ్ పోలీసులతో పాటు హైదరాబాద్ పోలీసులను ఆదేశించాడు. సింగర్ చిన్మయి భర్త, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ ప్రస్తుతం తన తాజా చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా ఇటీవల ఒక మీడియా ఇంటర్వ్యూలో 'మంగళసూత్రం' గురించి మాట్లాడుతూ, 'మంగళసూత్రం ధరించాలా? వద్దా? అనేది పూర్తిగా తన భార్య చిన్మయి నిర్ణయం అని. ఆ విషయంలో ఆమెను తాను బలవంతం చేయను అని వ్యాఖ్యానించారు. అయితే రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారి తీశాయి. కొందరూ వ్యాఖ్యలపై రాహుల్‌కి మద్దతునిస్తుండగా.. మరికొందరూ.. హిందు ధర్మాన్ని కించపరుస్తున్నారంటూ చిన్మయి-రాహుల్ దంపతులను టా÷-గ్గ÷ట్ చేసి విమర్శించడం మొదలుపెట్టారు. అయితే ఈ వివాదంలో చివరకు పిల్లల వరకు వెళ్లి ట్రోల్ చేయడంతో చిన్మయి పోలీసులను ఆశ్రయించాల్సి వచ్చింది.

# బాక్సాఫీస్ వార్ అన్నది మీడియా సృష్టి



ఏ సినిమాకు ఏదీ పోటీ కాదన్న అడవి శేష్ బాక్సాఫీస్ వార్ అనేది మీడియా సృష్టించిన పదం అని నటుడు అడివి శేష్ తన అభిప్రాయపడ్డారు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'డెకాయిట్' మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఇదే తేదీన యశ్ నటిస్తోన్న 'టాక్సిక్' కూడా విడుదల కానుంది. దీంతో ఈ రెండు సినిమాల మధ్య బాక్సాఫీస్ వార్ తప్పదని కామెంట్స్ వినిపిస్తున్నాయి. తాజాగా దీనిపై అడివిశేష్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. టాక్సిక్' సినిమాకు మేం భయపడడం లేదు. నేను ఎప్పుడూ సైలెంట్‌గా వచ్చి హిట్‌ను సొంతం చేసుకుంటాను. ప్రేక్షకులు కనీసం ఊహించని చోట వాళ్లను ఆశ్చర్యపరచడం నా అలవాటు. ఇక ఒకేసారి రెండు సినిమాలు విడుదలై హిట్‌లు సొంతం చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. 2018లో యశ్ నటించిన 'కేజీఎఫ్' షారుక్ 'జీరో' ఒకేసారి విడుదలయ్యాయి. రెండూ ఆదరణ సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు కూడా అంతే మా రెండు చిత్రాలు హిట్ అవుతాయని నాకు నమ్మకం ఉందన్నారు. రెండు సినిమాలు ఒకేరోజు ప్రేక్షకుల ముందుకు వస్తే వాటిలో ఒకటి ఫ్లాప్ అవుతుందనేది పూర్తిగా అసత్యం. ప్రేక్షకులే విజేతను నిర్ణయిస్తారు. 'లగాన్', 'గదర్:

ఏక్ ప్రేమ్ కథ' ఒకేసారి వచ్చి రెండూ బ్లాక్‌బస్టర్ విజయాలను సొంతం చేసుకున్నాయి. బాక్సాఫీస్ వార్ అనేది మీడియా సృష్టించిన ఒక పదమంతే. దాన్ని ప్రేక్షకులు పట్టించుకోరు. కథ బాగుంటే అది ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పిస్తుంది. ఆ వారాంతంలో ఏదైనా పండగ వస్తే అప్పుడు మరింత సందడి నెలకొంటుందని అడివి శేష్ చెప్పారు.

# నాని కోసం బాలీవుడ్ నుంచే దిగారా?



నేచురల్ స్టార్ నాని ఫుల్ స్వింగ్ లో ఉన్న సంగతి తెలిసిందే. కొంత కాలంగా నాని నటిస్తోన్న సినిమాలన్నీ మంచి విజయం సాధిస్తున్నాయి. : నేచురల్ స్టార్ నాని ఫుల్ స్వింగ్ లో ఉన్న సంగతి తెలిసిందే. కొంత కాలంగా నాని నటిస్తోన్న సినిమాలన్నీ మంచి విజయం సాధిస్తున్నాయి. మంచి వసూళ్లతో నిర్మాతలకు కాసుల పంట పండుతోంది. దసరా హాయ్ నాన్న సరిపోదా శనివారం, హిట్ ది థర్డ్ కేస్ తో వరుసగా నాలుగు విజయాలు అందుకున్నాడు. మరో రెండు విజయాలు నమోదైతే డబుల్ హ్యాట్రిక్ నమోదవుతుంది. ఆ ప్లానింగ్ దిశగానే నాని కమిట్ మెంట్లు జరుగుతున్నాయి. అందుకే మళ్లీ దసరా దర్శకుడినే రిపీట్ చేస్తున్నాడు. ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెలతో ది ప్యారడైజ్ సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే.




# అఖండ-2పై ఆసక్తికర పోస్ట్




మూవీలో శంకర్ మహదేవ్, కైలాశ్ ఖేర్ పాటలుతెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి అఖండ 2. బాలకృష్ణ , బోయపాటి శీను కాంబోలో వస్తోన్న ఈ సీక్వెల్ ప్రాజెక్ట్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుందని తెలిసిందే. మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన అఖండ 2 టీజర్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా నిలుస్తోంది. అఖండ ఫస్ట్ పార్ట్‌లో మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ బీజీఎం ఏ రేంజ్‌లో సినిమాకు హైలెట్‌గా నిలిచిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇక సీక్వెల్ ప్రాజెక్ట్‌లో అంతకుమించిన స్కోర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని ఇప్పటివరకు వచ్చిన రషెస్ చెబుతున్నాయి. కాగా మూవీ అండ్ మ్యూజిక్ లవర్స్‌కు థ్రిల్ అందించే అదిరిపోయే వార్త ఒకటి ఇప్పుడు ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లెజెండరీ సింగర్స్‌లో టాప్‌లో ఉంటారు శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్. ఈ ఇద్దరు సింగర్స్ పాటలు దేశమంతా ఎక్కడో ఒకచోట మార్మోగుతుంటాయని తెలిసిందే. అఖండ 2 కోసం ఈ ఇద్దరు కలిసి పనిచేయబోతున్నారన్న వార్త హైప్ పెంచేస్తుంది. నవంబర్ 7న అఖండ 2 ఫస్ట్ సింగిల్ ప్రోమోను ప్రకటించనున్నారని తెలిసిందే. నవంబర్ 9న ఫుల్ ట్రాక్‌ను లాంచ్ చేయనున్నారు. ఈ పాటను శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్ పాడినట్టు థమన్ ప్రకటించడంతో ఓ వైపు పాటతోపాటు మరో సినిమాపై కూడా అంచనాలు పెరిగిపోతున్నాయి. ఇక ఈ ఇద్దరి వాయిస్‌తో థియేటర్లలో స్పీకర్లు బద్దలు ఖాయమైపోయినట్టేనని అంటున్నారు సినీ జనాలు.

# దుల్కర్ కాంత మూవీ ట్రైలర్ విడుదల



మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ , దగ్గుబాటి రానా మల్టీస్టారర్‌గా వస్తున్న చిత్రం 'కాంత'. ఈ సినిమాకు తమిళ దర్శకుడు సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుంది. సముద్రఖని కీలక పాత్రలో నటిస్తున్నాడు. స్పిరిట్ మీడియా, వేఫేరర్ ఫిల్మ్స్ పతాకాలపై రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 1950 మద్రాస్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం నవంబరు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. 'ఊదిపడేయ డానికి నేను మట్టిని కాదు.. పర్వతాన్ని..' అంటూ దుల్కర్ చెప్పే డైలాగులు ఆకట్టుకుంటున్నాయి.




# 'ఎస్ఎస్ఎంబి 29' మూవీపై వీడని ఉత్కంఠ

## 15న గ్రాండ్ ఈవెంట్ నిర్వహిస్తున్న రాజమౌళి

ఇప్పుడు అంతటా మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్న'ఎస్ఎస్ఎంబి 29' గురించే చర్చ. ఈ నెలలో సినిమాకు సంబంధించి పెద్ద అప్డేట్ ఇస్తా అని రాజమౌళి ప్రకటించిన నేపథ్యంలో కొన్ని రోజులుగా నెట్టింట ఈ సినిమా పై చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే సినిమా టైటిల్ వదులుతార లేక మహేష్ బాబు లుక్ రివీల్ చేస్తారా అని అభిమానులు ఆతురతగా ఎదురు చూస్తున్నారు. అయితే దీని కోసం రాజమౌళి పెద్ద ఈవెంట్ ప్లాన్ చేసారు. ఈ విషయాన్నీ అయన తనయుడు కార్తికేయ అధికారికంగా ప్రకటించారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ నెల 15న ఈవెంట్ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను పోస్టు చేశారు. అలాగే ఈ సినిమా ఈవెంట్ ను 'జియో హాట్‌స్టార్' ఓటీటీ లో స్ట్రీమింగ్ కానుందంటూ వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో తన ట్వీట్‌కు ఓటీటీ సంస్థ ఖాతాను కార్తికేయ ట్యాగ్ చేయడంతో దీనిపై క్లారిటీ వచ్చింది. జియోహాట్ స్టార్ ఈ వీడియోను పోస్టు చేస్తూ ఇండియాలో 'ఎస్-ఎస్ఎంబి 29' ఈవెంట్ తమ ఓటీటీలోనే స్ట్రీమింగ్ అవుతుందని తెలిపింది.

-----------



# తెలుగులోకి ఎంట్రీ ఇచ్చిన కుంభమేళా మోనాలిసా



సోషల్ మీడియా వచ్చాక చాలామంది ఫేమస్ అవుతున్నారు. తమ టాలెంట్‌తో ముందుకు సాగుతున్నారు. . మహాకుంభమేళాలో దేవుడిని దర్శించుకొని రాకుండా కొంతమంది యూట్యూబర్స్ ఒక పూసలు అమ్మే అమ్మాయిని వీడియోలు తీసి సోషల్ మీడియా సెన్సేషన్ గా మార్చారు. ఆమె మోనాలిసా. కలువ రేకుల్లాంటి కళ్లు.. హీరోయిన్ ను మించిన అందం అంటూ మోనాలసాను ఆకాశానికి ఎత్తారు. ఇక ఆ వీడియోలు వైరల్ గా మారి మోనాలిసా సెలబ్రిటీగా మారడమే కాకుండా హీరోయిన్ గా కూడా ఛాన్స్ దక్కించుకుంది.ఇప్పటికే బాలీవుడ్ డైరెక్టర్ ఆమెను హీరోయిన్ గా చేస్తానని మాట ఇచ్చి తప్పిన విషయం తెల్సిందే. ఆ సినిమా మొదలు కాకముందే ఆగిపోయింది. ఇక ఇప్పుడు మోనాలిసా టాలీవుడ్ కు ఎంట్రీ కూడా ఎంట్రీ ఇచ్చింది. ఇటీవలే ఆమె నటిస్తున్న తొలి తెలుగు సినిమా పూజా కార్యక్రమాలతో మొదలయ్యింది. ఇట్స్ ఓకే గురు, క్రష్ లాంటి సినిమాలతో తెలుగుతెరకు పరిచయమైన హీరో సాయి చరణ్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం లైఫ్. శ్రీను కోటపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను శ్రీ వెంగమాంబ మూవీస్ బ్యానర్ పై అంజయ్య విరిగినేని, ఉష విరిగినేనిలు నిర్మిస్తున్నారు. ఇక ఈ సినిమాలో సాయి చరణ్ సరసన మోనాలిసా హీరోయిన్ గా నటిస్తోంది. మంచి కథతో తెరకెక్కుతున్న చిత్రమని, పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ కు ప్లాన్ చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే రిలీజ్ కు సిద్ధమవుతుందని తెలుస్తోంది. ఈ సినిమా కొద్దిగా పాజిటివ్ టాక్ తెచ్చుకున్నా మోనాలిసాను తెలుగులో ఆపడం ఎవరితరం కాదు. మరి ఈ పూసలు అమ్ముకొనే పిల్ల తెలుగు హీరోయిన్ గా సెట్ అవుతుందా లేదా అనేది చూడాలి.

# కేజీఎఫ్' ఫేమ్ హరీశ్ రాయ్ కన్నుమూత



శాండల్‌వుడ్‌లో విషాదం నెలకొంది. కన్నడ నటుడు, 'కేజీఎఫ్' ఫేమ్ హరీశ్ రాయ్ కన్నుమూశారు. గత కొంతకాలంగా థైరాయిడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన నేడు తుదిశ్వాస విడిచారు. ఆయన మరణంతో కన్నడ సినీ పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. హరీశ్ రాయ్ తన సుదీర్ఘ నట జీవితంలో ఎన్నో సినిమాల్లో తనదైన నటనతో ప్రేక్షకులను మెప్పించారు. 'ఓం' (1995) సినిమాలో డాన్ రాయ్‌గా, 'కేజీఎఫ్' సిరీస్‌లో ఖాసిం చాచా గా ఆయన చేసిన పాత్రలు ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోతాయి. మూడేళ్ల క్రితం ఒక ఇంటర్వ్యూలో హరీశ్ రాయ్ తన అనారోగ్య పరిస్థితిని వెల్లడించారు. ఆర్థిక సాయం చేయాలని ఆయన సినీ ప్రముఖులను కోరగా, పలువురు హీరోలు స్పందించి సహాయం అందించారు. కేజీఎఫ్‌లో హరీశ్ రాయ్ గడ్డం పెంచడానికి కూడా ఒక కారణం ఉంది. ఆ టైంలో అతడు క్యాన్సర్‌తో బాధ పడుతుండగా.. క్యాన్సర్ వలన గొంతు వాచిపోయింది. అది కనపడకుండా ఉండేందుకు గడ్డం పెంచానంటూ ఒక ఇంటర్వ్యూలో చెప్పుకోచ్చాడు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,